ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-కట్టంగూరు

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై కట్టంగూర్ సర్పంచ్ చెనగోని సతీష్ అసత్య ఆరోపణలను మానుకోవాలని మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఇటీవల గ్రామ అభివృద్ధి కొరకు 65 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని దాంతోపాటు గ్రామంలోని దేవాలయాలకు ప్రత్యేక నిధులను మంజూరు చేశారని వీటితోపాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న చిరుమర్తి లింగయ్య పై సర్పంచ్ నిరాధారమైన ఆరోపణలు సరికాదన్నారు. సర్పంచ్ సతీష్ నిధులను దుర్వినియోగం చేయడం వల్లే చెక్ పవర్ రద్దయిందని తెలిపారు. కట్టంగూరు అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే కృషి చేస్తున్న సర్పంచ్ సహకరించకుండా అడ్డుపడుతున్నాడని విమర్శించారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు రెడ్డిపల్లి మనోహర్, పొడిచేటి సైదులు ,మునుగోటి ఉత్తరయ్య తదితరులున్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
గురువారం 02 మార్చి 2023

ఎంపీడీవోకు గ్రామపంచాయతీ కార్మికుల వినతిపత్రం

నవతెలంగాణ-వలిగొండ

మూడు నెలలుగా తమకు జీతాలు అందడం లేదని ఈనెల 5వ తేదీ వరకు జీతాలు చెల్లించినట్లయితే సమ్మె చేపడతామని ఎంపీడీవో గీతారెడ్డికి వలిగొండ గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మధు, రాజు, రాము, శంకరయ్య, సత్తయ్య, లలిత, రాములు, రేణుక, భారతమ్మ, లింగమ్మ, భాను సుధా, నర్సమ్మ, ఆంజనేయులు, నరసింహ, స్వామి, సాయిలు, లక్ష్మయ్య, భారతమ్మ, ఎల్లమ్మ మరియమ్మ బిక్షపతి, శ్రీశైలం, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.రంగ వైభవంగా నరసింహుని దివ్య విమాన రథోత్సవం



అట్టహాసంగా గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు ప్రారంభం

- గిరిజన సాంప్రదాయాలు, కోలాటాలతో ర్యాలీ
- ఆకర్షణగా నిలిచిన గిరిజనుల నృత్యాలు
- తరలివచ్చిన గిరిజనులు, యువతీ యువకులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ గిరిజన సంఘ రాష్ట్ర మహాసభ సందర్భంగా మిర్యాలగూడలో బుధవారం చేపట్టిన మహా ప్రదర్శన బహిరంగ సభ విజయవంతమైనది. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి గాంధీ చౌక్ ఆర్టీసీ బస్టాండ్ రాజీవ్ చౌక్ మీదుగా భారీ ప్రదర్శన నిర్వహించారు. గిరిజన మహిళలు గిరిజన సాంప్రదాయాలతో నెత్తిపై ఖాళీ బిందెలతో ప్రదర్శన ఆకట్టుకుంది. యువతీ యువకులు పెద్ద ఎత్తున హాజరై ప్రదర్శనలో హోరెత్తించారు. కోలాట బృందాలు వేసిన నృత్యాలు ఆకర్షించాయి. గిరిజన పాటలతో కిలోమీటర్ పొడవునా గిరిజనులు ర్యాలీలో నిలిచారు. శ్రీరామ్ నాయక్ సుమారు రెండు గంటల పాటు సాగిన ర్యాలీ ఆకర్షించుకుంది. ఎన్నెస్పీ క్యాంపు మైదానంలో జరిగిన బహిరంగ సభ వేదికపై అతిథులు హాజరుకాగా గిరిజన మహిళలతో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి డాన్స్ వేయడంతో గిరిజన ప్రజలందరూ సభా వేదిక దద్దరిలే విధంగా కేరింతలు వేశారు. గిరిజన సంఘం మహాప్రదర్శన బహిరంగ సభ విజయవంతమైంది. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నాయక్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దిరావత్ రవి నాయక్ ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి నాయక్,కొర్ర శంకర్ నాయక్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, వివిధ సంఘాల నాయకులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాసం, లక్ష్మీనారాయణ వరలక్ష్మి, రాగిరెడ్డి మంగారెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, పాదూరి శశిధర్ రెడ్డి ఎండి.అంజాద్ మల్లు గౌతంరెడ్డి మాలోతు వినోద్ నాయక్ చౌదరి సీతారాములు, పరుశురాములు, రొంది శ్రీను, జటంగి సైదులు, పిల్లుట్ల సైదులు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేర్చితే ఊరుకోం

బహిరంగ సభలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ధర్మానాయక్, ఆర్. శ్రీరామ్‌నాయక్

ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేర్చితే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం ధర్మానాయక్ ఆర్.శ్రీరామ్ నాయకులు హెచ్చరించారు. బుధవారం మిర్యాలగూడలో జరిగిన తెలంగాణ గిరిజన సంఘం బహిరంగ సభలో వారు మాట్లాడారు. ఎస్టీ జాబితాలో 11 కులాలను చేర్చేందుకు ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని దీని వలన గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఇతర కులాలను చేర్చే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని దాని ఫలితంగానే తెలంగాణలో 10 శాతం రిజర్వేషన్ అమలవుతుందని చెప్పారు. గిరిజన తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అడవుల్లో నివసించే ఆదివాసి గిరిజనులకు అటవీ హక్కు చట్టం అమలు చేసి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. గతంలో ఇచ్చిన హామీలను అమలుపరచాలన్నారు. గిరిజనుల పై పెట్టినా అక్రమ కేసులలో ఎత్తివేయాలని సూచించారు. గిరిజనుల సంక్షేమం కోసం సంఘం అనేక పోరాటాలు చేస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను ఈ మహాసభలో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు పోరాటాల కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. మహాసభ 25 అంశాలను తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెరువుపల్లి సీతారాములు, టీజీఎస్ రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ధర్మ నాయక్ ,శ్రీ రామ్ నాయక్,ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, రైతు సంఘం జిల్లా నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్ ,ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు ,జగదీష్ చంద్ర పాదూరీ శశిధర్ రెడ్డి ,మల్లు గౌతంరెడ్డి, పాదూరు గోవర్ధన, రెమిడాల పరశురాములు, వరలక్ష్మి, చౌగాని సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

పాలకులు మారినా పేదల బతుకులు మారడం లేదు

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి

వేములపల్లి : కేంద్రంలో ,రాష్ట్రంలో పాలకులు మారినా పేదల బతుకులు మారడం లేదని ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో బుధవారం తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75ఏండ్లు దాటినప్పటికీ దళితుల, గిరిజనుల బతుకులు మారడం లేదన్నారు. విద్యకు, వైద్యానికి దూరం అవుతున్నాం ˜న్నారు.పోడుభూములను గిరిజనులకు అందివ్వాలని, హామీలు అమలు చేయాలన్నారు. అర్హులైన వారికి వెంటనే హక్కు పత్రాలు అందివ్వాలి అన్నారు. ధరల పెరుగుదలతో మహిళలు సరైన పోషకాహారం అందక రక్తహీనతతో అనారోగ్యం పాలవుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక ధరలు తగ్గిస్తామని హామీనిచ్చిన కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచి పేదలపై భారం అవుతుందన్నారు.70 లక్షల కోట్ల నల్లధనం తెప్పిస్తామని పేదల చేత జన్ ధన్ ఖాతాలు ఓపెన్ చేశారని అన్నారు .ప్రజా సంక్షేమం మరిచి అంబానీ, ఆదానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు చౌకగా అప్పచెబుతున్నారన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో మహిళలపై, దళితులపై దాడులు పెరిగాయన్నారు. భూమికోసం ,ముక్తి కోసం ,ప్రజల విముక్తి కోసం పోరాడిన తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగరనీయొద్దన్నారు.బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని, దీనికోసం పోరాటాలు చేయాలన్నారు. సమస్యల పరిష్కారం, హక్కుల సాధన ఎర్రజెండా తోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెరువుపల్లి సీతారాములు, టీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ధర్మ నాయక్ , రైతు సంఘం జిల్లా నాయక(లు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్ ,ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు ,జగదీష్ చంద్ర పాదూరీ శశిధర్ రెడ్డి ,మల్లు గౌతంరెడ్డి, పాదూరు గోవర్ధన, రెమిడాల పరశురాములు, వరలక్ష్మి, చౌగాని సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

క్రేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు

- బహిరంగ సభలో చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు భవిష్యత్తులో సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్సీ సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు బుధవారం మిర్యాలగూడలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.మోడీ ఆధానిల బంధం దేశానికి ప్రమాదకరంగా మారిందని చెప్పారు. దేశ సంపాదనను బడా బాబులకు దోచిపెడుతున్న మోడీకి ప్రజలు ఉద్యమాల ధార బుద్ధి చెప్పాలని చెప్పారు. ప్రజల ఆస్తులను కార్పొరేట్ల వాళ్లకు అమ్ముతూ ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నాడని విమర్శించారు. షేర్ మార్కెట్ అతలకూతులం కావడానికి ఆదాని కుంభకోణమే కారణమని ప్రధాని మోడీ అదానిల బంధం దేశ భద్రతకు ఆటంకం కలిగిస్తుందన్నారు. దేశంలో మతోన్మాద , కార్పొరేట్ శక్తులు ఏకమై దేశాన్ని దోచుకు తింటున్నాయన్నారు. వాటి ఫలితంగానే కుబేరుల ఆస్తులు పెరుగుతున్నాయని విమర్శించారు. రైతులు ,కార్మికులకు మాఫీ ఇవ్వని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ ఎలా చేస్తుందని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును దోచుకుంటున్న కార్పొరేట్ల కారణంగా ప్రజలపై భారం పడుతుందని వాపోయారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత, అటవీ హక్కుల చట్టం, ధరల నియంత్రణ చట్టం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఐటిరంగం కుదిలైపోయిందని అధిక వేతనం ఉన్న ఉద్యోగాలను తొలగిస్తుందన్నారు. నిజాయితీ ఉంటే ఆదానిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మార్చి 15 నుండి 30 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతలు ఏర్పాటు చేసి అన్ని మండలాల్లోనూ కేంద్రం ఆలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తామని తెలిపారు. ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ప్రజా ఉద్యమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

కార్పొరేట్ శక్తులకు ఏజెంట్ గా పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- బహిరంగసభలో జూలకంటి



వేములపల్లి : కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఏజెంట్‌గా పని చేస్తోందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు . బుధవారం మిర్యాలగూడ పట్టణంలో జరిగిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభలో ఆయన ప్రసంగించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నరేండ్లు పూర్తయిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల అయిందన్నారు .కేంద్ర, రాష్ట్ర పాలకుల విధానాల వల్ల నిత్యావసర ధరలు పెరిగాయన్నారు . పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ వ్యక్తులకు అప్పనంగా అప్పచెబుతున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారన్నారు. గిరిజన చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ కాలం వెలదీస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నల్లధనం తెచ్చి పేదల ఖాతాలో జమ చేస్తామని బూటకం మాటలు చెప్పారన్నారు. రైతుల ఆత్మహత్యలు నివారించలేదని, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను ఉపసంహరించడం కోసం 750 మంది రైతులు ప్రాణాలు కోల్పోతే చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఊడదీశారన్నారు. కొత్త పరిశ్రమలు నెలకొల్పుతామని హామీ ఇచ్చి ఉన్న పరిశ్రమలను బడా బాబుల చేతుల్లో పెట్టారన్నారు. బహుళ జాతి కంపెనీలకు దాసోహం అయ్యారని, చిన్న మధ్య తరగతి వ్యాపారులను దివాలా తీయించారన్నారు. ఎస్టీ, ఎస్సీ లపై దాడులు ,దౌర్జన్యాలు పెరిగాయన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నష్టం చేసే విధానాలను అవలంబిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడకుండా దేశ సంపదను బహుళ జాతి కంపెనీలకు దోచిపెడుతున్నారన్నారు .రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. ఒకే దేశం ,ఒకే మతం, ఒకే పన్ను ,ఒకే ఎజెండా అంటూ దేశానికి నష్టం చేస్తున్నారన్నారు. గిరిజనుల భూములను లాక్కొని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు డబుల్ బెడ్రూం ఇవ్వకుండా ఊరుకో కోడి ఇంటికో ఈక లాగా వ్యవహరిస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలకు ఇండ్లు ,ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. 12 లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు అందివాలన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పనిచేయాలన్నారు. నల్లగొండ జిల్లా అభివద్ధి చెందాలంటే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, సాగు తాగునీరు అందివ్వాలి అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయడానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం వల్ల పూర్తి కావడం లేదన్నారు. ఎత్తిపోతల పథకాలను ప్రాజెక్టు అంతర్భాగంగ ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. నల్ల చట్టాలు చేయకుండా వామపక్ష పార్టీలు పోరాటాలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలంటే అసెంబ్లీలో, పార్లమెంటులో వామపక్ష పార్టీల అభ్యర్థులు ప్రాతినిధ్యం వహించాలన్నారు. దేశ అభివద్ధికి ప్రజా సంక్షేమానికి వామపక్ష పార్టీలు అనునిత్యం పోరాటాలు చేస్తున్నారని దీనికి ప్రజల మద్దతు ఎంతో అవసరమన్నారు.

























14న జిల్లా సదస్సు

నవతెలంగాణ-నల్లగొండ

గొర్రెల మేకల పెంపకదారుల సంఘం నల్లగొండ జిల్లా సదస్సు ఈ నెల 14న జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి అవిసెట్టి శంకరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సదస్సులో 9 డిమాండ్లను తీర్మానం చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న గొర్రెలు పంపిణీ చేయాలని, గ్రామాలలో ఉపాధి పథకం ద్వారా సామూహిక గొర్రెల షెడ్లు నిర్మించాలని తెలిపారు. 5000 గొర్రెలకు ఒక డాక్టర్ నియమించి అంబులెన్స్ వాహనాల ద్వారా వైద్య సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో గొర్రెల మార్కెట్‌ను నిర్మించి గొర్రెల ప్రాథమిక సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు గొర్రెల, మేకల పెంపకదారులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సుని విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్‌ఎస్‌తోనే దేశాభివృద్ధి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సారథ్యంలో కేంద్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే దేశాభివృద్ధి జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల 50 మంది యువకులు క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్ చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్ తీగల మహేష్, గ్రామ యువజన సంఘం అధ్యక్షుడు తీగల నవీన్, వెంకటేష్, దిలీప్, కిషోర్, శోభన్, జనార్ధన్, జానయ్య, శివ, గోవర్ధన్, శంకర్, గణేష్, సందీప్, వేణు, నాగరాజు, చిరంజీవి, శ్రీకాంత్, వీరయ్య, భరత్, అంజయ్య, నితి,న్ వరుణ్ ఉన్నారు.

గ్యాస్ మంటలు

- ధరల మంటకు తోడైన గ్యాస్.. ● తలకిందులు అవుతున్న వంటింటి బడ్జెట్ ● ఎలక్షన్‌లు ముగియడంతో ధరలు పెంచారంటూ సామాన్యుడి ఆగ్రహం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఏం తినేటట్టు లేదు... ఏం కొనేటట్టు లేదు.. అన్న విధంగా ఉంది సామాన్యుని ప్రస్తుత పరిస్థితి. నిత్యాసర వస్తువుల ధరలతో మొదలై పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యుని నడ్డి విరిచేలా చమురు సంస్థలు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. జాకీర్ హుస్సేన్ తబలా వాయిస్తున్నట్లు శివమణి డ్రమ్స్ మోగించినట్లు.. కోహ్లీ సెంచరీ చేసినట్లు వంటగ్యాస్ ధరలు పెంచుతున్నాయి. ఒకవైపు పెట్రోల్ మంట.. మరోవైపు వంట గ్యాస్ ధర పెంపుతో సామాన్య ప్రజలకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదు. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో ప్రజల ఇండ్లల్లో మళ్లీ నరేంద్ర మోడీ సర్కార్ గ్యాస్ మంట పెట్టిందని సామాన్య ప్రజలు ఆరోపిస్తున్నారు. సామాన్యులకు మార్చి ఒకటవ తేదీనే చమురు సంస్థలు షాకిచ్చాయి. వంట గ్యాస్ ధర మరోసారి పెరిగింది. గృహ అవసరాల కోసం వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను 50, వాణిజ్య సిలిండర్ ధర 350.50 రూపాయలను పెంచుతూ చమురు సంస్థలు ప్రకటించాయి. దీంతో ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో ఎల్పీజీ సిలిండర్ ధర 1,174 రూపాయలు కాగా, వాణిజ్య సిలిండర్ ధర 2,358 రూపాయలకు చేరింది.



జిల్లాలో వినియోగం..

నల్లగొండ జిల్లాలో భారత్, ఇండియన్, హెచ్పీ అన్ని కలిపి మొత్తం 32 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. ఈ గ్యాస్ ఏజెన్సీల నుండి 4,79,568 గృహ అవసరాల సిలిండర్ల కనెక్షన్లు, 1500 వాణిజ్య గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రతినెల సుమారు 1,66,322 గృహ అవసర గ్యాస్ సిలిండర్లు, 2వేలపైనే వాణిజ్య సిలిండర్లు ఉపయోగిస్తున్నారు. పెంచిన ధరలతో వీరందరిపై భారం పడుతుంది.

గత ఏడాది కాలంగా ధరల పెంపు...

గత ఏడాది కాలంగా గ్యాస్ ధరల పెంపు ఈ విధంగా ఉంది. జనవరిలో 2022 లో 970.50 రూపాయలు ఉన్న గ్యాస్ ధరకు మార్చి నెలలో 50 రూపాయలు పెంచారు. దీంతో 1,020.50 రూపాయల అయింది. తిరిగి వెంటనే ఏప్రిల్ నెలలో మళ్లీ 50 రూపాయలను పెంచింది. దీంతో 1070.50 రూపాయలకు గ్యాస్ ధర చేరింది. జూన్ నెలలో 3.50 రూపాయలు పెంచి1074 రూపాయలు చేశారు. జూలై నెలలో 50 రూపాయిలు పెంచడంతో 1124 కు ధర చేరింది. తిరిగి ఆగస్టు నెలలో 50 పైసలు పెంచడంతో 1124.50 కి పెరిగింది. ఏ గ్యాస్ వచ్చి వారి మనసులో చేరిందో డిసెంబర్ నెలలో 50 పైసలను తగ్గించింది. దీంతో 1,124 రూపాయలు అయ్యింది. బుధవారం పెంచిన 50 రూపాయల ధరతో నల్లగొండ జిల్లాలో వంట గ్యాస్ ధర రూ.1,174లకు చేరింది. ఇక వాణిజ్య సిలిండర్ ధర గత నాలుగు నెలల క్రితం 1984 రూపాయలు ఉండగా 2023 ఫిబ్రవరి నెలలో రూ.2,008 అయింది. ప్రస్తుతం 350 రూపాయలు పెంచగా నల్లగొండ జిల్లాలో 2,358 కు ధర చేరింది.

సబ్సిడీకి కత్తెర...

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉజ్వల కనెక్షన్లకు మినహాయించి అన్నింటికీ ఇప్పటికే కత్తెర వేసింది. దీంతో సామాన్యుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. మొదటగా గ్యాస్ ధరలను పెంచుకుంటూ వచ్చిన మోడీ సర్కార్ సబ్సిడీ అకౌంట్‌లో జమ చేస్తామని చెప్పి దాన్ని దశలవారీగా తగ్గిస్తూ వచ్చి పూర్తిగా ఎత్తివేసింది. కేంద్రంలో బీజేపీ కంటే ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్, అంతకు ముందు ప్రభుత్వాల హయాంలో సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని వినియోగదారుడు చెల్లించవలసి ఉండేది. సబ్సిడీ మొత్తాన్ని ప్రభుత్వం చమురు కంపెనీలకు ఇచ్చేది. మోడీ సర్కార్ ఈ విధానాన్ని మార్చింది. సబ్సిడీలను నేరుగా కంపెనీలకు చెల్లించడంతో వినియోగదారులకు అసలు ధర తీయడం లేదని, ఎక్కువ ధర చెల్లిస్తున్నాడని చెబుతూ ప్రత్యక్ష నగదు బదిలీని తీసుకువచ్చింది. దీని ప్రకారం సిలిండర్ మొత్తం ధరను వినియోగదారుడు చెల్లిస్తే ఆ తర్వాత సిలిండర్ పై ఎంత సబ్సిడీ ఉందో వినియోగదారుని ఖాతాలో జమ చేసింది కేంద్ర ప్రభుత్వం. అయితే ప్రత్యక్ష నగదు బదిలీ విధానం వల్ల గ్యాస్ సబ్సిడీ ఎంతో అసలు ధర ఎంతో వినియోగదారునికి తెలుస్తుంది అన్నది బీజేపీ వాదన. చెప్పినట్లుగానే వినియోగదారుల ఖాతాలో సబ్సిడీ మొత్తాన్ని జమ చేస్తే వచ్చింది. వినియోగదారుడు గ్యాస్ బుక్ చేసి ప్రతిసారి బ్యాంకుకు వెళ్లి సబ్సిడీ జమ అయిందో లేదో చూసుకోవడం కష్టంగా మారింది. ఈ క్రమంలోనే గ్యాస్ సబ్సిడీ ని తొలగిస్తూ వచ్చింది. ఆ తర్వాత కరోనా సాకుతో మొత్తం సబ్సిడీని నిలిపివేస్తూ సిలిండర్ ధరల రేటును క్రమంగా పెంచుకుంటూ వస్తుంది.

టిఫిన్ చేసే పరిస్థితి లేదంటున్న సామాన్యుడు...

పెరిగిన ధరలతో ఇప్పటికే ధరలను పెంచిన హోటల్ యజమానులు ప్రస్తుతం వాణిజ్య సిలిండర్ ధరలు పెంచడంతో టిఫిన్ ధరలను కూడా మరోసారి పెంచేందుకు సిద్ధమయ్యారు. హోటల్‌ను బట్టి 30 నుండి 40 రూపాయలు ఉన్న టిఫిన్లు రూ.60 వరకు చేరే అవకాశం ఉంది. వివిధ పనుల నిమిత్తం హడావుడిగా బయటికి వచ్చిన సామాన్యుడు ఇకనుండి హోటలలో టిఫిన్ చేసే పరిస్థితి ఉండదని, తిరిగి ఇంటికి వెళ్లే వరకు కాలి కడుపుతో ఉండాల్సిందేనని వాపోతున్నారు.

కట్టెలపోయే దిక్కు..

మెగావత్ జయమ్మ (గృహిణి, ఎస్ఎల్బీసీ కేబి తండా)



ఒక్క సిలిండర్ 12 వందల దాకా అయింది. అంత ధర పెట్టి కొనలేం. అన్ని ధరలు పెరిగాయి. పెరిగిన ధరలతో పల్లెటూరులోను బ్రతకలేని పరిస్థితి. మాలాంటి వారికి కట్టెలపోయే దిక్కు. రోజు కూలి చేస్తే 200 వస్తుంది. ధరలు ఇలా పెరిగితే ఎలా బ్రతకాలి. కట్టెలు కూడా దొరికే పరిస్థితి లేదు ధరలను వెంటనే తగ్గించాలి.

బ్రతకాలంటే ధరలు పెంచాల్సిందే

పద్మనాభుని భరత్ కుమార్ (ఆర్పీ రోడ్ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు)



మాకు సిలిండర్ రెండు రోజులు వస్తుంది. నెలకు 12 సిలిండర్లు పడతాయి. షాపు పెట్టిన మొదట్లో 900 రూపాయలు సిలిండర్ ఉండేది. తర్వాత 1400, ఆ తర్వాత ధరలు పెంచుతూనే ఉన్నారు. నిత్యవసర, లేబర్ ధరలు పెరిగాయి. గ్యాస్ ధరలను ఇలా పెంచుకుంటూ పోతే ఎలా మేం ధర పెంచితే కస్టమర్లు ఊరుకోరు. మాకు ఎల్లాలి కదా మేము బ్రతకాలంటే ధరలు పెంచాల్సి వస్తుంది.

సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ పోరాటం

- మిర్యాలగూడలో నిర్వహించిన సమ్మెలో తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి చెప్పారు. అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు రోజుల సమ్మెలో భాగంగా మొదటి రోజు బుధవారం అంగన్‌వాడీలు సీడీపీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సీడీపీఓ మమతకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలని, అంగన్‌వాడీలపై రాజకీయ ఒత్తిడిలను తగ్గించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకే ఫుడ్ సరఫరా చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు గ్రా డ్యూటీ చెల్లించాలని చెప్పారు. వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. టీచర్లతో సమానంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. 2018 అక్టోబర్‌లో కేంద్రం పెంచిన వేతనం అంగన్‌వాడీ టీచర్లకు రూ. 1,500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1,250 రాష్ట్ర ప్రభుత్వం ఎరియర్స్‌తో సహా చెల్లించాలన్నారు. 2017 నుండి టీఏ, డీఏ బకాయిలు మొత్తం చెల్లించాలని, దీనికి సరిపడా బడ్జెట్‌ను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. 3 సంవత్సరాల రేషన్ షాపు ట్రాన్స్‌పోర్ట్ చార్జీలను వెంటనే చెల్లించాలన్నారు. పీఆర్సి ఎరియర్స్ 2021 జూలై, అక్టోబర్, నవంబర్ మూడు నెలలవి వెంటనే చెల్లించాలని, ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేసి ఈ సమస్య పరిష్కార కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మదర్స్ కమిటీలకు చైర్మెన్ తల్లులను మత్రమే నియమించాలని, గ్రామ సర్పంచులను చైర్మెన్ నియమాకం చేసే పద్ధతిని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పిల్లలకు రూ.1.15 ల నుండి రూ.5లకు, గర్భిణీ,బాలింతలకు రూ.2.40 సైల నుండి రూ.10లకు పెంచాలి. డబుల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలని తెలిపారు. ఎలాంటి షరతులు లేకుండా మినీ అంగన్‌వాడీ సెంటర్‌ల అన్నింటిని మెయిన్ సెంటర్లుగా గుర్తించాలని కోరారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలన్నారు. 2017 నుండి ఇంక్రిమెంట్, ఇన్‌చార్జి అలవెన్స్ బకాయిలు చెల్లించాలన్నారు. ఎన్‌టీఎస్ యాప్‌ను పూర్తిగా రద్దు చేయాలని, కేవలం పోషన్ ట్రాకర్ మాత్రమే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ పని చేయడానికి వీలుగా ఐప్యాడ్ ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాలకు (ఈవెంట్స్) ఇచ్చే డబ్బులు రూ. 250 నుండి రూ.2,000 లకు పెంచాలన్నారు. రేషన్ బియ్యాన్ని శుభ్రపరిచిన వెహికల్ ద్వారానే సప్లై చేయాలన్నారు. ఎండకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని చెప్పారు. జీఓ నెం 14, 19, 8 లను వెంటనే సవరించాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు ఆసరా, కళ్యాణలక్ష్మి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథాకలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డబ్బికార్ మల్లేష్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, నూకల జగదీశ్‌చంద్ర, ఆయూబ్, మాధవరెడ్డి, వాడపల్లి రమేష్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు పార్వతి నాయకురాలు ప్రమీల, తుడి అరుణ, స్వరాజ్యం బెజ్జం నాగమణి, స్వరాజ్యం, జీ. రజిత, ఝాన్సీ, రాధాబాయి, విజయ, శేషు మని, గౌసియా, చంద్రకళ, మండే వనజ, నాగమణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ కలెక్టరేట్ : అంగన్‌వాడీ ఉద్యోగుల హక్కుల సాధనకై బుధవారం నుండి రేపటి వరకు జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ముందు బుధవారం సమస్యల సాధనకై సమ్మె ప్రారంభించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు కే. విజయలక్ష్మి, ఆర్.మంజుల, బీ. రత్న, పీ.సరిత, పీ. లక్ష్మి, ప్రకృతాంబ, మని రూప, యాదమ్మ, హేమలత కృపావతి, ఆర్ కళమ్మ, వినోద, రేణుక, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సీఐటీయూ అండ

- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికారు మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ



కార్మికులకు సీఐటీయూ అండగా నిలుస్తుందని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డబ్బికారు మల్లేష్ అన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన కార్మికుని కుటుంబానికి బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. తోటి కార్మికునికి కష్టం వచ్చినప్పుడు కార్మికులు కలిసికట్టుగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు. కార్మికులకు సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ప్రతీ ఒక్క కార్మికుడు సంఘం సభ్యత్వం తీసుకొని సంక్షేమ బోర్డులో గుర్తింపు పొందాలన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆపదలో ఉన్న కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ సంఘం జిల్లా నాయకులు నూకల జగదీశ్ చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు బీఎం.నాయుడు, పెయింటింగ్ అధ్యక్షులు మంద రాజు, ఉపాధ్యక్షులు నాగుల్ మీరా, సురేందర్, ప్రధాన కార్యదర్శి సైదులు నాయక్, కోశాధికారి పాశం గోవర్ధన్‌రెడ్డి, బుజ్జిబాబు, ప్రచార కార్యదర్శులు కురిమేడి సోములు, ఎండీ.గౌస్, పోకల ప్రసాదు, రాంబాబు, యాదగిరి, రాజు, చీమలపాటి సైదులు, కోటి, తదితరులు పాల్గొన్నారు.

'కడవరకు కమ్యూనిస్టుగా వీరయ్య'

నవతెలంగాణ-చిట్యాల



కడవరకు కమ్యూనిస్టుగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెద్దబోయన వీరయ్య ఉన్నారని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. పెద్దబోయన వీరయ్య (87) మృతి పట్ల వారు సంతాపం తెలిపారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో బుధవారం వీరయ్య మృతదేహం పై ఎర్రజండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరయ్య స్వాతంత్ర్య సమరయోధుడు అమరజీవి అని పెద్దబోయన బాలయ్య సోదరుడని ఆయన సేవలను కొనియాడారు. వీరయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపంతో పాటు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రూరల్ మండల కార్యదర్శి అరూరి శీను, పార్టీ మండల నాయకులు గుడిసె లక్ష్మి నారాయణ, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, మాజీ సర్పంచ్ మేడీ పాపయ్య, మిడిదొడ్డి బిక్షం, యాదయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉరుమడ్ల గ్రామంలో..

ఉరుమడ్లలో అనారోగ్య కారణాలతో మరణించిన సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు రూపని పార్వతమ్మ (63) మరణం తీరని లోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. ఉరుమడ్ల గ్రామంలో ఆమె మృతదేహం పై బుధవారం పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల నాయకులు ఐతరాజు నర్సింహ, గ్రామ శాఖ కార్యదర్శి బెలిజ మల్లయ్య కురుపటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలిమినేడులో సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, 8వ వార్డు సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే కనీసం నెలకొక రోజు సమావేశం కూడా నిర్వహించడం లేదన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీఓ ఫిబ్రవరి నెలలో గ్రామపంచాయతీ సమావేశం నిర్వహించలేదని ఆరోపించారు. ఒకవైపు గ్రామపంచాయతీ సిబ్బంది జీతాలు రావడంలేదని వారు ఆందోళన చేస్తున్న పట్టించుకోవడం లేదని, మరోవైపు గ్రామంలో వీధిలైట్లు రావడం లేదని అడిగితే కాంట్రాక్టు వేయాలంటున్నారన్నారు. గ్రామంలో రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలన్నారు. అదేవిధంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆరూరి శ్రీను మాట్లాడుతూ నియమ నిబంధన ప్రకారం ప్రతి నెల సమావేశం నిర్వహించి గ్రామ ప్రజల సమస్యలు చర్చించి పరిష్కరించాలి కానీ సమావేశాలు కూడా నిర్వహించకపోవడం దురదృష్టకరమన్నారు. సమావేశాలు నిర్వహించని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, ఎంపీఓలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సూరకంటి రామ్‌రెడ్డి, ఆరూరి శంబయ, పార్టీ గ్రామ కార్యదర్శి పంది నరేష్, దేశబోయిన నరసింహ, ఆరూరి దుర్గయ్య, బసవయ్య, గడ్డం నర్సిరెడ్డి, అరూరి నరసింహ, బొంగు స్వామి, యాదయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు గోలి సాయికిరణ్, ఆరూరి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల వాసి చెరుపల్లి కవితకు డాక్టరేట్

నవతెలంగాణ- చిట్యాలటౌన్



చిట్యాల పట్టణానికి చెందిన చెరుపల్లి శేషగిరి-కమలమ్మల కుమార్తె, మాజీ శాసనమండలి సభ్యులు, ప్రస్తుత సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సోదరుని కుమార్తె చెరుపల్లి కవితకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం శ్రీశైలం ప్రాంగణంలో ఆచార్య పెద్దారపు చెన్నారెడ్డి పర్యవేక్షణలో "తెలంగాణ సాయుధ పోరాటంలో ఆరుట్ల దంపతుల పాత్ర - ఒక పరిశీలన" అనే అంశంపై చేసిన పరిశోధనకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కవితకు ఫిబ్రవరి 28న డాక్టరేట్ ప్రకటించింది. కవిత ప్రస్తుతం మహబుబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర శాఖలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. కవిత తన పాఠశాల విద్యను చిట్యాల పట్టణంలోని అరవింద ఉన్నత పాఠశాలలో, ఇంటర్ రవి జూనియర్ కళాశాల చిట్యాలలో, డిగ్రీని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో, పీజిని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుంచి పూర్తి చేశారు. కవితకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్‌రావు, రిజిస్ట్రార్ బట్టు రమేష్, పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య పెద్దారపు చెన్నారెడ్డి శ్రీశైల శాఖ పీఠాధిపతి ముసుగు శ్రీనివాసరావు ఆ శాఖ ఇతర ఆచార్యులు, భర్త డాక్టర్ ఈసారపు సైదులు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పియ చిన్నమ్మ ఇతర అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.



మోడీ సహకారంతోనే ప్రపంచ కుబేరుడుగా ఆదాని

నవతెలంగాణ-మిర్యాలగూడ



మోడీ సహకారంతోనే ప్రపంచ కుబేరుడుగా ఆధాని ఎదిగాడని వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ అన్నారు. బుధవారం హిండెన్ బర్గ్ అద్దంలో అదానీ అక్రమాలు అంశంపై ప్రజాసంఘాలు నిర్వహించిన సదస్సులో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య అధ్యక్షతన వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ మాట్లాడారు. 1980 చివరలో ఒక సాధారణ వ్యాపారిగా జీవితాన్ని ప్రారంభించిన గౌతమ్ అదానీ గత ప్రభుత్వాల సహకారంతో ఎదిగి నేడు నరేంద్ర మోడీ సహకారంతో ప్రపంచ కుబేరుల సరసన నిలిచాడన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ డొల్ల కంపెనీల పేరుతో పెట్టుబడులు పెట్టి దేశ ఆర్థిక వ్యవస్థను తన గుప్పిట్లో ఉంచుకున్నారు. పిడికెడు మంది సంపన్నులకు దేశ సంపద దక్కేలా ఈ దేశ బడ్జెట్ రూపుదిద్దుకొంటుంది. ఏండ్లుగా ఈ దేశ ప్రజలు పెంచుకున్న ఎల్ఐసీ లాంటి సంస్థ ఇవాళ అదానీ తాకిడికి కుదేలు అయింది. గ్యాంగ్ స్టార్ పెట్టుబడులు అధికం అయ్యాయి. హిండెన్ బర్గ్ ఎంతో లోతుగా పనిచేసి అదానీ కంపెనీ షేర్ల అప్రూవల్ గుజరాత్‌కు చెందిన చార్టెడ్ అకౌంటెన్సీ చూసింది. అది నామ మాత్రం అని తేలిపోయింది. కాబట్టి నేడు అదానీయే కాకుండా ఈ దేశ సంపదను దోచుకుని అంతర్జాతీయ క్రోనీ క్యాపిటలిజం పెంచుకున్న చాలా మంది వరుస క్రమంలో బయటకు వస్తారని అదానీ ఆశ్రీతులైన నేటి నరేంద్రమోడీ ప్రభుత్వం పై ప్రజలు తీర్పు ఇచ్చే సమయం అతి దగ్గరలోనే ఉందన్నారు.

బస్టాండ్‌ల్లో మెరుగైన సౌకర్యాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి ఆర్‌టీసీ డిపో పరిధిలో గల నార్కట్‌పల్లి చిట్యాల చౌటుప్పల్ బస్టాండ్లలో సీసీ కెమెరాలు, ప్రయాణికులు కూర్చోవడానికి అనుగుణంగా కుర్చీలు, ఫ్యాన్లు, మంచినీటి సౌకర్యం ఉచితంగా అన్ని బస్టాండ్‌లలో మరుగుదొడ్డి సౌకర్యం కల్పించినట్లు నార్కట్‌పల్లి ఆర్‌టీసీ డిపో మేనేజర్ వెంకటమ్మ పేర్కొన్నారు. బుధవారం డిపో మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆర్టీసీలోనే సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణం లభిస్తుందని చెప్పారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ప్రతి బస్ స్టేషన్‌కు ఒక ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. బస్టాండ్లలో ఉన్న షాపులలో ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్యాలయ సూపరిండెంట్ నరసింహ, డిపో సూపర్వైజర్ యాసిన్ అలి పాల్గొన్నారు.



'గంజాయి అమ్మినా, సేవించినా కఠిన చర్యలు'

నవతెలంగాణ-నల్లగొండ

గంజాయి అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. నల్లగొండ పట్టణంలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన పలువురు యువకులకు బుధవారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సై రాజశేఖర్‌రెడ్డిలు యువకుల తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. గంజాయి సేవిస్తూ పట్టుబడిన 9 మంది యువకులను ఎస్పీ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించినట్టు చెప్పారు. పట్టణంలో గంజాయి విక్రయిదారులపై ప్రత్యేక నిఘా ఉంచినట్టు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రజలు ఎక్కడైనా యువకులు గంజాయి సేవిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యమని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన 10 లక్షల రూపాయల విలువ గల సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకిరేకంటి విజయ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ నరేష్, గ్రామఅధ్యక్షులు లింగయ్య, ఉప్పలయ్య, కర్నాకర్, చంద్రయ్య, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.



కంటివెలుగు శస్త్ర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మండల స్థాయిలో కంటి వెలుగు శస్త్ర చికిత్స కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 11వ వార్డు కౌన్సిలర్ కస్తాల శ్రావణ్‌కుమార్ కోరారు.బుధవారం వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.ముఖ్యంగా వృద్ధులు పేదవాళ్లు శస్త్ర చికిత్సల కోసం జిల్లా కేంద్రంలో వెళ్లాలంటే భారంతోకూడిన పని కావటం అంత దూరం వెళ్లలేక కంటి సమస్యలతో బాధపడుతున్నారన్నారు.ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి మండల స్థాయిలోనే శస్త్ర చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గండ్ల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సరిత వీరారెడ్డి, రాజా, కారింగుల విజయ, క్యాంపు ఇన్‌చార్జి ఇందిరాల రామకృష్ణ, డాక్టర్ సుష్మ మల్లికా, శివ పాల్గొన్నారు.



పురాతన దేవాలయాలకు పుట్టినిల్లు పిల్లలమర్రి

నవతెలంగాణ-సూర్యాపేట

పురాతన దేవాలయాలకు పుట్టినిల్లు పిల్లలమర్రి అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.బుధవారం స్థానిక పిల్లలమర్రిలో కొలువై ఉన్న శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో 119వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వారు పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈనెల 3 నుండి 8 వరకు జరిగే ఉత్సవాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు సహకరిస్తామని చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల పునర్‌నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తుందని పేర్కొన్నారు.చారిత్రక దేవాలయాల్లో జరిగే ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, దేవాలయ సమన్వయ కమిటీ సభ్యులు రాపర్తి మహేష్‌కుమార్, కొరివి సతీష్, చెరుకుపల్లి చినమల్లయ్య,బీఆర్ఎస్ 12వ వార్డు అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, శివాలయ చైర్మెన్ జెర్రిపోతుల భిక్షం, గవ్వ కేశవరెడ్డి, గవ్వ వెంకటకృష్ణారెడ్డి,సట్టు అచ్చయ్య, చెరుకుపల్లి ఉపేందర్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



టెన్త్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-చివ్వేంల

పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని జీసీసీజీఎం సీతారాంనాయక్ అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు టెన్త్ పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలో తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయాలన్నారు.ఉన్నత చదువులకు తొలిమెట్టు పదవ తరగతి కాబట్టి విద్యార్థులంతా మంచిమార్కులు సాధించాలన్నారు.వసతిగృహం పరి సరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్‌వార్డెన్ కవిత, ప్రధానోపాధ్యాయులు లింగయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలి

- రాష్ట్ర గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సీతారామ్

నవతెలంగాణ-కోదాదరూరల్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని రాష్ట్ర గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సీతారామ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బాలాజీనగర్‌లో గల గిరిజన బాలికల ఆశ్రమవసతి గృహాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు.ప్రభుత్వం సంక్షేమహాస్టల్స్‌లో మెరుగైన వసతులు కల్పిస్తుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతలక్ష్యాలను చేరుకోవాలన్నారు.పదవ తరగతి విద్యార్థులకు 60 రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యావసతి హాస్టల్స్‌లో కలిపిస్తున్న సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.టెన్త్ ఫలితాల్లో 100శాతంఉత్తీర్ణత సాధించాలన్నారు.అనంతరం వసతిగృహపరిసరాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మ, పాఠశాలసిబ్బంది సుజాత, స్వరూప, రేణుక, ఉషా, రెహనా, స్వాతి, ప్రమీల, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

వంటగ్యాస్ సిలిండర్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ రేపు ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేట

పేద మధ్యతరగతి ప్రజలపై పెనుభారంగా మారుతున్న గ్యాస్ ధర పెంపుదలకు నిరసనగా శుక్రవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ,మండల, పట్టణ కేంద్రాలలో ధర్నా నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం ధర్నా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరను తగ్గించే వరకు నిరసన కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పిల్లలమర్రి మత్స్య కార్మిక సొసైటీతో ఇతరులకు సంబంధం లేదు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పిల్లలమర్రి మత్స్య కార్మిక సొసైటీతో రాయినిగూడెం సొసైటీకి సంబంధం లేదని పిల్లలమర్రి మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు తూటిపల్లి మహేష్ అన్నారు.బుధవారం వారం జిల్లా కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. మొదటి నుండి పిల్లలమర్రి, రాయిని గూడెం గ్రామ పంచాయతీలు వేరుగా ఉన్నాయన్నారు. పిల్లలమర్రి ఫ్రీ విలేజ్ కావడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2018లో పిల్లలమర్రి సొసైటీ ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు.అప్పటి నుంచి పిల్లలమర్రి చెరువులోనే చేపలు పట్టుకొని జీవనం గడుపుతున్నామని చెప్పారు.రాయినిగుడెం సభ్యులకు గ్రామంలో కేతబోయిన చెరువు, ఊరకుంటనూతనంగా తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన చెక్‌డ్యాంతో పాటు సూర్యాపేట సద్దుల చెరువులో సగభాగం ఉందన్నారు.గతంలో సూర్యాపేట పట్టణానికి చెందిన సొసైటీ నాయకుడు పిల్లలమర్రి సొసైటీ కావాలంటే తనకు రూ.5 లక్షలివ్వాలని, లేకుంటే కానివ్వనని బెదిరించారని పేర్కొన్నారు.అంత డబ్బు ఇచ్చు కొలేమని చెప్పడంతో వ్యక్తిగతంగా కోపం పెంచుకొని సురేష్ సొసైటీ కాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.తాను చెప్పిన మాట వినకుంటే సద్దులచెరువులో భాగం ఇవ్వమని రాయినిగూడెం సభ్యులను సైతం బ్లాక్‌మెయిల్ చేస్తున్నారన్నారు.బ్లాక్ మెయిలింగ్ పాల్పడే వారిపై పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు తుటిపల్లి శ్రీను, వీరయ్య, సత్తయ్య సాంబయ్య,నూతి సైదులు, చింతకాయల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నాయంటూ రైతుల ఆందోళన

నవతెలంగాణ-కోదాదరూరల్

పొట్ట దశకు వచ్చిన వరి పొలాలు నీరు అందక ఎండిపోతున్న అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆయకట్టు పరిధిలోని చివరి గ్రామాల రైతులు కోదాడ ఖమ్మం రహదారిపై గంటసేపు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ మాట్లాడారు.ఆర్కే మేజర్ పరిధిలోని చివరి గ్రామాలైన మొగలాయికోట, శాంతినగర్, లక్కవరం, తమ్మర,గొండ్రియాల, చిమిర్యాల, కొత్తగూడెం, గ్రామాల రైతులు పంటలు చేతికొచ్చి చివరిదశలో నీరందక ఎండిపోయే పరిస్థితి నెలకొన్నదన్నారు. ఈవిషయాన్ని ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పపరిష్కరించడం లేదన్నారు.గత్యంతరం లేక రోడ్డుపై ధర్నాలు చేస్తున్నామన్నారు.ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి రైతుల పంట పొలాలను కాపాడాలన్నారు.రైతుల చేస్తున్న ధర్నా విషయం తెలుసుకున్న ఎన్నెస్పీ ఎస్ఈ నర్సింహారావు హామీ మేరకు ధర్నాను విరమించారు.ఈ సందర్భంగా రైతులందరూ పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వారికి



అందజేశారు.ఈ ఆందోళనలో నెల్లూరి నర్సింహారావు, కమతం సైదయ్య, మందారపు నాగేశ్వరరావు, వేమూరి శ్రీనివాసరావు, కిరణ్‌రెడ్డి, భాస్కర్, శివాజీ,వరప్రసాద్, రాంబాబు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి మరింత కృషి



నవతెలంగాణ-మునగాల

దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరింతగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బరాఖత్‌గూడెం గ్రామంలో బుధవారం వెంకటేశ్వరస్వామి పాలక మండలి ప్రమాణ స్వీకారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అల వర్చుకోవాలని ఆయన సూచించారు.నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అంతకు ముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన పాలకవర్గ అధ్యక్షులుగా బొంతు పుష్పావతి మోహన్‌రావు, పాలకవర్గ సభ్యులుగా ప్రతాపనేని లావణ్య, గంధంరాంబాబు,నారగాని సైదులు, కొర్రమాలు,ఎల్.గోపయ్యచే ప్రమాణస్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల వీరమ్మ దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రమేశ్, కార్యనిర్వహణ అధికారి తుమ్మల వెంకటచలపతి, ఆలయ అర్చకులు కందాల శ్రీనివాసాచార్యులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోదాటి వెంకన్న, ఉప్పుల ఇంద్రారెడ్డి, వేనేపల్లి రమేశ్‌బాబు, మోహన్‌రెడ్డి, బొంతు వంశీ,పాషా, దస్తగిరి, యూసఫ్, నాగరాజు, పాల్గొన్నారు.

వాసవిక్లబ్ సేవలు మరింత విస్తృతపరచాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

వాసవి, వనితా క్లబ్‌ల సేవలను మరింత విస్తృతపరచాలని వాసవి క్లబ్ రీజినల్ చైర్మెన్ రాయపూడి భవాని కోరారు.బుధవారం నేరేడుచర్లలో జరిగిన వాసవి, వనితా క్లబ్‌లు సంయుక్తంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నేరేడుచర్ల వాసవిక్లబ్ సేవే పరమావధిగా జాతీయంగా, అంతర్జాతీయంగా నిరుపేదలకు విశేష రీతిలో ఆర్థిక సహాయసహకారాలు అంద జేస్తుందన్నారు. నేరేడుచర్ల వాసవి క్లబ్ నూతన కార్యవర్గాలు ఏర్పడిన అనతికాలంలోనే ఇతరక్లబ్‌ల కంటే సేవలలో ముందంజలో ఉన్నారని కొనియాడారు.అనంతరం రీజినల్ సెక్రెటరీ తిరునగరు పద్మావతి,జోన్‌చైర్మెన్ భువనగిరి లావణ్యలతో కలిసి పాక్షికంగా అంగవైకల్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద మహిళకు వాకింగ్ స్టాండ్‌ను పంపిణీ చేశారు. అంతకుముందు వాసవి క్లబ్ సేవా కార్యక్రమాల రికార్డులను తనిఖీ



చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి, వనితా క్లబ్ అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్ వీరవెల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శులు గజ్జెల కోటేశ్వరరావు, పోలిశెట్టి సంధ్య, కోశాధికారులు యాగాభాగ్యలక్ష్మి, పోలిశెట్టి అశోక్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాచకొండ శ్రీనివాసరావు, మాజీ జోన్ చైర్మెన్,కందిబండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ సభ్యులు ఊటుకూరు నటరాజు, మాశెట్టి మోహన్, వీరవెల్లి కోటేశ్వరరావు, పాల్వాయి గోపాలకృష్ణ, వాసు ,వెంపటి వెంకన్న, పోతుగంటి సత్యం, వీరవల్లి చిన్నప్పయ్య,జూలూరు అశోక్,పివిటి , కిషన్, కొత్త పద్మావతి, సువర్ణ, ఇందిర, లక్ష్మీ, ప్రసన్న, శోభారాణి, జ్యోతి, కందిబండనర్మద, కరుణ, కందిబండ కళావతి తదితరులు పాల్గొన్నారు.

పలు షాపులను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన పోతరాజు విజయకుమార్, మున్సిపాలిటీకి చెందిన వంగాల సుగుణమ్మలకు దళితబంధు పథకంలో భాగంగా మంజూరైన రూ.10లక్షల సహాయంతో పోతరాజు విజయకుమార్ హైదరాబాదులో జేసీరెడ్డి చికెన్‌సెంటర్‌ను, వంగాల సుగుణమ్మ మేడ్చల్ జిల్లా మేడిపల్లిలో కిరాణా,జనరల్‌స్టోర్‌ను ఏర్పాటు చేసుకోగా ఎమ్మెల్యే గాదరికిషోర్ ఆదేశానుసారం మున్సిపల్ చైరెపర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్ వారి దుకాణాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితబంధు సహాయంతో మంచిస్థాయికి ఎదగాలని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దళితబంధు లబ్దిదారుడు విజయకుమార్ మాట్లాడుతూ దళితులను గుర్తించి వారు కూడా గొప్పగా బతకాలనే ఆలోచనతో ఈ పథకం ఏర్పాటు చేయడం దళితులకు ఒక వరం లాంటిదన్నారు. తిరుమలగిరి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి దళితబంధు అమలయ్యే విధంగా చేసిన ఎమ్మెల్యేకు, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





రోడ్ల మీదే అవిరిపోతున్న మంచినీరందించే పథకం

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రతి ఇంటికీ నీరందించే మిషన్ భగీరథ పథకం రోడ్ల మీదే అవిరైపోతుందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్, జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్ ఆరోపించారు. స్థానిక నేరేడుచర్ల పట్టణ కేంద్రం ఎన్టీఆర్ కాలనీ దగ్గర పగిలిన పైపులైన్ వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి మంచినీరందించే పథకం రోడ్లమీదే ఆవిరైపోతుందని, జాతీయ రహదారిపై మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్ కావడంతో భగీరథ నీళ్లు రోడ్డుమీద వరదలై పారడంతో పాటు పొలాలూ కొట్టుకుపోయాయన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లగాని సుబ్బుగౌడ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, మహిళా అధ్యక్షురాలు రమణ, ట్రెజరర్ సయ్యద్‌హుస్సేన్ పాల్గొన్నారు.



సైబర్‌నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-నూతనకల్

నేటి సమాజంలో రోజురోజుకు విపరీతమవుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని విజయమేరీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు తల్లిదండ్రులు ఉపయోగించే మొబైల్ ఫోన్ పిన్ నెంబర్లను, ఓటీపీ నెంబర్లను ఎవరికి తెలియజేయకూడదని ఎవరైనా సైబర్ ఉచ్చులో చిక్కుకొని డబ్బులు పోగొట్టు కున్నట్లయితే 1930 కి డయల్ చేసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులను వీలుంటే తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నాగార్జునగౌడ్, స్థానిక ఎస్సై వై.ప్రసాద్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సబీనా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మోడల్‌స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-తిరుమలగి

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండలం అనంతారం మోడల్ స్కూల్‌లో మంగళవారం జరిగిన విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు.విద్యార్థులు అనేక రకాల పరిశోధనలు కనిపెట్టి వారి పరిజ్ఞానాన్ని పరిశోధనల ద్వారా ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలకు బుధవారం పాఠశాలలో సీహెచ్ రజిని పీజీటీ ఆంగ్ల ఉపాధ్యాయురాలు సహాయంతో (దాత) విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మాట్లాడుతూ సర్ సివి రామన్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం 28వ తేదీన నేషనల్ సైన్స్ డే జరుపుకుంటాం. రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన ఈ రోజునే జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మెడల్స్ సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పల శ్రీహరి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉప్పల శ్రీహరి సేవలు మరువలేనివని పలువురు రాజకీయ పక్షాల నాయకులు, వ్యాపారులు, మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు అన్నారు.పట్టణానికి చెందిన రాఘవేంద్ర సూపర్‌మార్కెట్ ఓనర్ ఉప్పల శ్రీహరి సంతాపసభ బుధవారం ఆర్యవైశ్య కల్యాణమండపంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన సుదీర్ఘకాలం 18 ఏండ్లు వర్తక సంఘం పట్టణ అధ్యక్షుడిగా పని చేశారన్నారు.వయోవృద్ధుల సంఘానికి అధ్యక్షుడిగా పని చేశారన్నారు.ఏ పదవిలో ఉన్నప్పటికీ అందర్నీ కలుపుక పోయే గుణతత్వం కలవారన్నారు.అజాతశత్రువు అన్నారు.పట్టణంలో పలు సేవా కార్యక్రమాలకు కూడా తన వంతు ఆర్థికసాయం అందించారన్నారు.ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయన కుమారులు ఉప్పలసత్యం, రమేష్,చంద్రశేఖర్, ఉప్పల భాస్కరరావు,రఘురాం, వివిధ రాజకీయ పక్షాల నాయకులు సామల శివారెడ్డి,మామిడి వెంకటేశ్వర్లు, పాలకూరి బాబు, ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి ఎరగానినాగన్న,ఓరుగంటి నాగేశ్వర్‌రావు, అర్వపల్లి రంగారావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు గజ్జి ప్రభాకర్,గెల్లి అప్పారావు, రామ్మోహన్‌రావు,ఊరే వెంకయ్య, వర్తకసంఘం జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు, అర్వపల్లి రంగారావు,దొంతగాని సత్యనారాయణ, హనుమంతరావు పాల్గొన్నారు.



జిల్లా సాంస్కృతికసారథి నూతన అధ్యక్షునిగా మేడిపల్లి వేణు

అర్వపల్లి : సూర్యాపేట జిల్లా సాంస్కృతిక సారథి నూతన జిల్లా అధ్యక్షునిగా మేడిపల్లి వేణు ఎన్నికైనట్లుగా తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వేణు తెలంగాణ సాంస్కృతిక కళాజాత బృందం సభ్యులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల , కుందమల్ల నాగలక్ష్మీ, పోత రాజు శిరీష పాల్గొన్నారు.



తూర్పు గూడెంలో కంటి వెలుగు

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించగా ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పల్లె దావకాన డాక్టర్ సుప్రియ అన్నారు. బుధవారం కంటి పరీక్షలు 83 మంది చేయించుకున్నారు మిగతావారు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కవిత రెడ్డి, శ్రీలత ఆశా వర్కర్లు సరిత శీల తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిపై దాడిని నిరసిస్తూ రాస్తారోకో

నవతెలంగాణ- ఆలేరుటౌన్

భూపాలపల్లి నియోజకవర్గంలో హాత్ సే హాత్ జూడో యాత్రలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై దాడిని నిరసిస్తూ మండల కేంద్రంలో బుధవారం బస్టాండ్ చౌరస్తా ఆవరణలో ఎన్ఎస్‌యుఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసనగా కేసీఆర్ ,భూపాల్ పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌పి పట్టణ అధ్యక్షులు జావేద్, 12వ వార్డు యూత్ అధ్యక్షులు జిల్లి నాగరాజు, యూత్ టౌన్ ఉపాధ్యక్షులు కాసుల భాస్కర్, కర్రె మహేష్ ,సాయి గూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమగాని ప్రభు , శివశంకర్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేసే కుట్ర తగదు

- **అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం**
- **సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కల్లూరి మల్లేశం**

నవతెలంగాణ -రామన్నపేట

నూతన జాతీయ విద్యా విధానంతో అంగన్వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేసే కుట్ర పండుతున్నారని జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం ఆరోపించారు. మూడు రోజుల అంగన్వాడీల సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి, మొదటిరోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాల వైఫల్యాలను నిరసిస్తూ మూడు రోజుల పాటు సమ్మె నిర్వహిస్తున్నామన్నారు.



భువనగిరి

దశాబ్దకాలంగా అంగన్వాడీల సమస్యలు పేరుకుపోయినా ప్రభుత్వాలు నిమ్మకు నీరేత్తినట్టుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంలో, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంలో, పెన్షన్లు, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందాయన్నారు. కేంద్రం ఐసీడీఎస్ లకు బడ్జెట్‌లో మొండి చేయి చూపిందన్నారు.. 45 సంవత్సరాలు పైబడి పని చేస్తున్న ఉద్యోగులకు ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు, ఆరోగ్య, ఉద్యోగ



రామన్నపేట

భద్రత లేదన్నారు. దీర్ఘకాలంగా పేరుకుపోయినా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెతో ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ నాయకురాలు కె.అరుణ, కల్పన, సీఐటీయూ మండల కన్వినర్ గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యుల ఆదిమూల నందీశ్వర్, నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, ఎన్. సంధ్య, విజయలక్ష్మి వనజ, వసంత, సునిత, మంజుల, మాదదవి, సుమత, లలిత, అలివేలు, గంటెపాక శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

ఆలేరుటౌన్/ఆలేరురూరల్ : అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో గ్రాట్యుటి చట్టాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బూరుగు స్వప్న లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం మొదటిరోజు సమ్మెను పురస్కరించుకొని ఆలేర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లతో కలిసి , ఆలేరు రైల్వే స్టేషన్ నుండి ఐసీడీఎస్ ఆఫీస్ వరకు ర్యాలీ జరిపి అనంతరం ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ఐసీడీఎస్‌కు కేంద్రం బడ్జెట్ పెంచాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మొరిగాడి రమేశ్, మండల కన్వీన ర్ సంగి రాజు, నాయకులు శ్యామల, ఉమ, మంజుల, సునిత, భాగ్య, అనురాధ, పద్మ, భూలక్ష్మి, కళ్యాణి, వహీదా, సరిత, బాలలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్లను ,ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు

భువనగిరి : అంగన్వాడి టీచర్లు ఆయన ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు అన్నారు .సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు బుధవారం జూనియర్ కళాశాల నుండి ర్యాలీగా వెళ్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్ల ఆయాల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు తీసుకొస్తున్న సంక్షేమ పథకాలన్నింటినీ ప్రజల్లోకి



ఆలేరుటౌన్

తీసుకెళ్లడంలో ఉపయోగించుకుంటున్నారని కార్మిక చట్టాలు అమలు చేయకుండా ఈఎస్ఐపీఎఫ్ ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని పశ్చిమ బెంగాల్ కేరళ రాష్ట్రాల్లో ఇస్తున్నట్లుగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రమాద బీమా సౌకర్యాలు గుర్తింపు కార్డులు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరు రమాకుమారి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బూడ భాగ్య అంగన్వాడీ ఆయా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు శాహెద, శారదా శ్యామల, పద్మ, కర్ణ, భువనేశ్వరి, భాగ్య, అనిత, లక్ష్మి పాల్గొన్నారు



శ్రీ మహావిష్ణు అలంకారం గరుడ వాహన సేవలో నరసింహుడు

- **వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు**

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం నిత్యారాధనల అనంతరం లక్ష్మీ నరసింహ స్వామిని శ్రీ మహావిష్ణు గా అలంకారం గావించి గరుడ వాహన సేవలో అలంకరించి ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో యజ్ఞచార్యులు, ఉప ప్రధానార్చకులు, అర్చక బృందం, పారాయనీకులు అత్యంత వైభవంగా ఆలయ మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య వైభోగాన్ని సాక్షాత్ శ్రీమహావిష్ణువు అలంకారంలో గరుడ వాహన సేవలో భక్తకోటికి దర్శన భాగ్యం కలిగించడం ఈ వేడుకల్లో ప్రత్యేకతని తెలిపారు. ఈ వేడుకల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఎన్ గీత తదితరులు పాల్గొన్నారు.

నరసింహుని దివ్య విమాన రథోత్సవం

బ్రహ్మోత్సవాల్లో శ్రీ స్వామి వారు కల్యాణ త్రిమూర్తులుగా దివ్యమైన రథంపై వేంచేసి సకలోపచారములు జరిగిన పిదప భక్త రక్షణార్థమై భక్తకోటికి తన విలక్షణమైన అనుగ్రహాన్ని కటాక్షించుటకు రథోత్సవ వేడుకగా మాడవీధుల్లో విహరించి నయనానందకరంగా చేశారు.. రథమును శరీరముగా, ఆత్మను సారధిగా పేర్కొని పరమాత్మ కటాక్షం పొందటమే రథోత్సవ పరమని ఈ వేడుక సూచిస్తున్నదని తెలిపారు.

కొనసాగుతున్న ధార్మిక సభలు

ఉత్సవాలలో భాగంగా ఈ నెల రెండు వరకు కొనసాగుతున్న ధార్మిక సాహిత్య సంగీత మహాసభలలో భాగంగా బుధవారం శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి మహిళా భజన మండలి మిర్యాల లక్ష్మీ బృందం,శబరి గిరీష అయ్యప్ప భక్త బృందంలచే భజన, భాస్కరభట్ల ఆంజనేయ శర్మ చే శ్రీ మత్ భాగవతాంతర్గతమైన గజేంద్రమోక్షం అంశంపై ఉపన్యాసం గావించారు. బాల రామాంజనేయ భగవతార్ సీతా కళ్యాణం హరికథ గానం చెప్పారు.

కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కొండపైన బస్టాండ్ వద్ద, కొండ క్రింద కళ్యాణకట్ట వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వంశీకృష్ణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు. సాయి సంజీవిని హాస్పిటల్ ప్రదీప్ ఆధ్వర్యంలో కొండపైన బస్టాండ్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి.ఎర్రబెల్లి దయాకర్ రావు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బుధవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారు మా ఇలవేల్పుని ఈ సందర్భంగా స్వామివారి కి పూజలు నిర్వహించారు. యాదాద్రి ఆలయాన్ని ప్రపంచ ప్రఖ్యాత ఆలయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చిదిద్దారు. గతంలో యాదాద్రి కి వచ్చిన వారు ఇప్పుడు వచ్చి చుస్తే యాదాద్రి కేనా వచ్చింది అన్నంత అభివృద్ధి జరిగిందని అన్నారు. మహి మాన్వితమైన ఈ దేవాలయాన్ని సందర్శించే భక్తులకు ఈ ఆలయ ప్రాంగణంలోనే సకల సదుపాయాలు కల్పి0చారని చెప్పారు. సీఎం కెసిఆర్ దార్శనికత తో రాష్ట్రం అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చెందాలని ఆ దేవుడిని ప్రార్థించానని మంత్రి చెప్పారు. ఆ దేవుడు ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నాను అని మంత్రి తెలిపారు. అంతకు ముందు మంత్రి కి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు మంత్రి కి స్వామి వారి పట్టు వస్త్రాలతో ఆశీర్వచనం అందించారు.కాగా, సీఎం కేసీఆర్ స్ఫూర్తి తో తాను తన పాలకుర్తి నియోజకవర్గం లోని పలు దేవాలయాలను అభివృద్ధి పరుస్తున్నట్లుగా చెప్పారు.



రేవంత్ రెడ్డి పాదయాత్రకు స్పందన చూసి బీఆర్ఎస్ దాడులు

నవతెలంగాణ- వలిగొండ

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్రకు లభిస్తున్నవిశేష స్పందన చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతు ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి దాడులు చేస్తున్నారని ఇది సమంజసం కాదని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని సర్వేలు చెబుతున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి తీసుకురాలేదని, నాసిరకమైన సిసి రోడ్లు నిర్మిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, ఎంపీపీ నూతి రమేష్, మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య, మాజీ ఎంపిటిసి పల్సం సతీష్, గరిసే రవి, బత్తిని లింగయ, గంగాపురం దైవాదినం, బత్తిని సహదేవ్, కాసుల వెంకటేశం, బద్దం సంజీవరెడ్డి, కొండూరు సాయి, పాలకుర్ల వెంకటేశం, ధనుంజయ, సమ్మద్, గంజి నారాయణ, కీర్త రమేష్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ భూమి పూజ

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండల పరిధిలోని కేచిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ భూమి పూజ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్ళు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య జిల్లా నాయకులు, పల్సం స్వామి, వలిగొండ ఎంపీటీసీ పల్సం రమేష్, పబ్బతి మల్లేశం, మాద శంకర్, పాల్గొన్నారు.

వృద్ధులు, మహిళలపై నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి

- **రాచకొండ కమిషనర్ డీఎస్.చౌహాన్**

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి జోన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాచకొండ కమిషనర్ డీఎస్.చౌహాన్ ఆదేశించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో క్రైమ్‌పై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో అవసరమైన మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రజలలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. లివృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర , భువనగిరి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్ ఏసీపీ ఎస్.వెంకట్ రెడ్డి , కే.నర్సింహా రెడ్డి, సైదులు , ఎన్.ఉదయ్ రెడ్డి, భువనగిరి జోన్ సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు, ఎస్ఐలు



తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ధన్యవాదాలు...

యాదాద్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాచకొండ పోలిస్ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ మంగళవారం సాయంత్రం వరకు బందోబస్తు ఏర్పాట్లను అధికారులతో పాటు సమీక్షించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడం వల్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ- భువనగిరిరూరల్



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ డైరీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డి శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి కెవి ఉపేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరయ్య, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, భువనగిరి తహశీల్దార్ వెంకటరెడ్డి, జిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జగన్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రామారావు, అధికారులు పాల్గొన్నారు

లింగయ్య మృతి సీపీఐకి తీరని లోటు

- **రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

సిపిఐ నాయకులు కురుమిద్ద లింగయ్య (65) అనారోగ్యంతో అక్కాళంగా మృతి చెందడం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సహాయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కోతులాపురం గ్రామంలో లింగయ్య భౌతిక కాయాన్ని సందర్శించి_ పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగయ్య1975లో మండల విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్, యువజన సమాఖ్య ఎఐవైఎఫ్‌లో పని చేస్తూ సిపిఐ మండల కార్యవర్గంలో పనిచేశారు.1990 నుండి 2014 మండల కార్యదర్శిగా కొనసాగారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా,వ్యవసాయ కార్మిక సంఘ బాధ్యతలు నెరవేర్చారు. గ్రామ ఉపసర్పంచ్ గా ఉంటూనే 2001లో గుడి మల్కాపురం గ్రామానికి ఎంపీటీసీగా ఎన్నికై మండల పరిషత్ ఉపాధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసచారి, నాయకులు చింతకాయల నరసింహ, సుదర్శన చారి,కృష్ణదౌల జంగయ్య చిలువేరు గాలయ్య



భౌతిక కాయాన్ని సందర్శించి జోహార్లు అర్పించారు. అనంతరంఅంత్యక్రియల్లో మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు ఉజ్జని రత్నాకర్ రావు,నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోదా శ్రీరాములు,జిల్లా కార్యవర్గసభ్యులు బచ్చనగోని గాలయ్య,ఏశాల అశోక్, కొల్లూరి రాజయ్య,బోలుగురి నర్సింహా,తీర్పారి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శులు దుబ్బాక భాస్కర్, చాపల శ్రీను, సీపీఐ సీనియర్ నాయకులు దేశిడి నరేందర్ రెడ్డి,బీఆర్ యస్ మండల అధ్యక్షులు కత్తులలక్ష్మయ్య,మండల కార్యవర్గ సభ్యులు, కలకొండ సంజీవ, చిలువేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, కందుల లింగమ్మ,సర్పంచులు కురుమిద్ద కళమ్మ పొట్ట సత్యం, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య,సర్పంచ్ సుర్వి యాదయ్య,కొండూరు వెంకటేష్, మహేష్, పాల్గొన్నారు

డబుల్ బెడ్ రూమ్ ఎంపికలో నిజమైన అర్హులకు చుక్కెదురు

- **అనర్హులనే ఎంపిక చేస్తున్నారని అర్హుదారుల ఆవేదన**



నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ అసలైన లబ్దిదారులను ఎంపిక చేయడంలో అధికారులు , ప్రజా ప్రతినిధులు సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో నిజమైన అర్హులకు చుక్కెదురవుతుంది.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో కౌన్సిలర్ల వారీగా

అఖిలపక్ష కమిటీ వారీగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తలా ఇన్ని అని, గుసగుసలు వినిపిస్తున్నాయి.అసలైన అర్హులను గుర్తించలేయడం లేదని ప్రజల్లో చర్చ జరుగుతుంది. నాయకులుగా చలామణి అవుతున్న వారే తలాకొన్ని పంచుకుంటూ, తమకు డబ్బులు ముట్టజెప్పిన వారి పేర్లను ఉండేలా చూస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ఎలాంటి అధికార పలుకుబడి లేని వారు, ఇండ్లలో పని చేసేవారు, కూలి పనులు చేసేవారు, వితంతువులు, పూలు అమ్ముకొని జీవించేవారు పాత ఇంపాసామాందుకానులలో పనిచేసేవారు తమకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వస్తుందో లేదో అని ఆందోళన చెందుతున్నారు.

పురపాలక సంఘంలో ఎంక్వయిరీ కోసం ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. పురపాలక సిబ్బందితో కలిసి 12 వార్డులలో అధికారి తిరిగినప్పటికీ, ఎంపిక ప్రక్రియ సజావుగా జరగలేదని తెలుస్తుంది. అధికారులు మాత్రం ఇప్పటివరకు ఫైనల్ లిస్టు ప్రకటించడం లేదు. అర్హులైన వారిని గుర్తిస్తామంటున్నారు. నిజమైన అర్హులనే గుర్తించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తామని తహసిల్దార్ రామకృష్ణ చెబుతున్నారు. 64 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను 500 పై చీలుకు దరఖాస్తులు అందాయి.

డబుల్ బెడ్ రూమ్ ఇల్లుకి దరఖాస్తు చేసుకున్నాను
వనపర్తి సర్వర్



20 ఏండ్ల నుండి కిరాయి ఇంట్లో ఉంటున్నాను. అనేకసార్లు ఇంటి స్థలం కోసం, డబుల్ బెడ్ రూమ్ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఇళ్లలో పనిచేస్తున్నాను. కిరాయి ఇండ్లు దొరకడం కష్టంగా మారింది. కులాంతర వివాహం చేసుకున్నాను. ప్రభుత్వం నుండి ఎలాంటి పారితోషికం అందలేదు.

డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి.

కిరాయి ఇంట్లో 60 ఏండ్ల నుండి జీవిస్తున్నాం
ఎండి.నజ్మా



తాము కిరాయి ఇంట్లో 60 సంవత్సరాల నుండి జీవనం సాగిస్తున్నాము ఇల్లు లేదు. తండ్రి రిక్షా తొక్కి, వచ్చే ఆదాయంతో జీవిస్తున్నాము. ఐదుగురం కుటుంబ సభ్యులు, అందరం ఆడవాళ్ళమే. ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకం అందలేదు.

కడు పేద దాన్ని ఇల్లు కేటాయించండి
మడూరి సోమ లక్ష్మి



తాను కడు పేద దాన్ని గత 30 సంవత్సరాల నుండి కిరాయిల కట్టలేక, పూలు అమ్మితే వచ్చిన ఆదాయంతో బతకలేక జీవనం కష్టంగా మారింది. రైస్ మిల్లులో పనిచేసేదాన్ని రైస్ మిల్లు మూత పడింది. అధికారులు ప్రజాప్రతినిధులు దయతలిచి నిలువ నీడ లేని నాకు ఇల్లు కేటాయించాలి.

కొడుకు చనిపోతే ఇల్లు లేని కారణంగా వీధిలో ఉంచాం
దండ బోయిన లక్ష్మి



30ఏండ్ల నుండి కిరాయి కుంటున్నాను. కొడుకు చనిపోతే కిరాయి ఉంటున్న ఇంట్లోకి రానివ్వలేదు. నిలువ నీడ లేకపోవడంతో రోడ్డుపైనే ఉంచాల్సి వచ్చింది. కోడలు అంగవైకల్యం కలది మనుమలు మనుమరాలు తో ఆర్ట్ పేషెంట్ నైనప్పటికీ , కిరాయింట్లో జీవనం సాగించాల్సి వస్తుంది.

నిజమైన అర్హులను గుర్తించడం లేదు
నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుత్తా శమంతా రెడ్డి



డబుల్ బెడ్ రూమ్ పంపిణీ ప్రక్రియలో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు నిజమైన అర్హులను గుర్తించాలి. పట్టణంలోని 12 వార్డుల్లో నిజమైన అర్హులని ఇప్పటివరకు 33 మందిని గుర్తించాం. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకి వారిని ఎంపిక చేయాలని.ఇదే విషయమై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పామేలసత్పత్రికి, ఆలేరు తహసీల్దార్ రామకృష్ణకి , కమిషనర్ మారుతి ప్రసాద్‌కు అర్హులైన మహిళలతో కలిసి వినతి పత్రం అందజేశాం.

వంటగ్యాస్ ధరలు పెంచి మహిళా దినోత్సవ కానుక ఇచ్చిన మోడీ

- **3న కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేయాలని పిలుపు**
- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి**

నవతెలంగాణ-మోత్కూరు

ప్రధాని మోడీ వంట గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచి మహిళలకు మహిళా దినోత్సవ కానుక ఇచ్చారనిబీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు రూ.400 ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధర నేడు పెంచిన ధరలతో రూ.1160 అయ్యిందని, కమర్షియల్ సిలిండర్ పై ఒక్కరోజే రూ.350 పెంచి 2250 చేశారని, పేదలకష్టాలను, స్థితిగతులను పట్టించుకోకుండా ప్రధాని మోడీ అదానీ, అంబానీల ఆస్తులు పెంచే పనిలోఉన్నారని తెలిపారు. పేదల కోసమని తెచ్చిన ఉజ్వల స్కీంతో బడుగు, బలహీన వర్గాలకు ఎలాంటి న్యాయం జరగడం లేదని, ఆ స్కీంను పేపర్లకే పరిమితం చేసి ఆచరణలో మాత్రం ధరలు పెంచుతూ పేదలపై ఆర్థిక భారం మోపుతున్నారన్నారు. గత 9 ఏళ్లుగా మోడీప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలకు కళ్ల ముందు కనిస్తోందని, ఏ రంగంలో విజయంసాధించిందో, ప్రజలకు ఏ రంగంలో మేలు చేసిందో చెప్పే దమ్ము కేంద్రానికి ఉందా అని ప్రశ్నించారు.గ్యాస్, పెట్రోల్, డీజిల్, రైల్వే టికెట్లతో సహా జీఎస్టీ పేరుతో అన్నింటి మీద ధరలు పెంచి ప్రజల బతుకులను ఛిద్రం చేస్తుందని, కార్మికులకు, నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో, రైతులకు గిట్టుబాటు ధరల కల్పనలో ఘోరంగా విఫలమైందన్నారు. కేంద్రంలో సహకార శాఖను ఏర్పాటు చేసి అమిత్ షాను మంత్రిగా



నియమిస్తే సహకార వ్యవస్థకు మంచి రోజులు వస్తాయని భావించామని, కాని కేంద్రం విధానాలతో ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ దేశంలో కొత్తగా 2 వేల సహకార సంఘాలను ఏర్పాటు చేస్తామని ప్రతిపాదనలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సహకార సంఘాల్లో కన్జూమర్ పెట్రోల్ బంకులు పెడితే బయట సర్వీస్ బంకుల్లో అమ్మే ధర సహకార సంఘాల కన్జూమర్ పెట్రోల్ బంకులకు ఇవ్వకపోవడంతో అవి దివాళా తీసి మూతపడ్డాయని తెలిపారు. వంట గ్యాస్ ధరల పెంపునునిరసిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 3న జిల్లాలోని అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో మహిళలతో కలిసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మున్సిపాలిటీ ప్రధానకార్యదర్శి గజ్జి మల్లేష్, మహిళా మండల అధ్యక్షురాలు మల్లం అనిత, బీసీ సెల్ అధ్యక్షుడు పానుగుల్ల విష్ణుమూర్తి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాంపాక నాగయ్య, కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, మార్కెట్ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, నాయకులు మర్రి అనిల్ కుమార్, మెంట నగేష్, కంచర్ల క్రాంతికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలకు తరలివెళ్లిన యువకులు, నాయకులు

నవతెలంగాణ-చివ్వెంల

మిర్యాలగూడలో జరుగుతున్న తెలంగాణ గిరిజన రాష్ట్ర మూడవ మహా సభలకు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో యువకులు బుధవారం తరలివెళ్లారు. తరలిన వారిలో జిల్లా నాయకులు శ్రీను, గిరి, సుశాంత్, ప్రశాంత్, చింటూ, ఈశ్వర్, కిషోర్, నాగ, సింహాద్రి, పండు, సంతోష్, సంపంత్ ఉన్నారు.



సూర్యాపేటలో..

సూర్యాపేట : మిర్యాలగూడలో జరిగే గిరిజన సంఘం రాష్ట్ర బహిరంగ సభకు సీపీఐ(ఎం) నాయకులు తరలివెళ్లారు. స్థానిక వార్డులో పార్టీ మాజీ కౌన్సిలర్, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరిగోవింద్ జెండాఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వన్‌టౌన్ కమిటీసభ్యులు వల్లపుదాసు సాయికుమార్, అర్వపల్లి లింగయ్య, గంధమల్ల భాగ్యమ్మ, గంగపురి శశిరేఖ, మామిడి సుందరయ్య,భిక్షమమ్మ, సునీత, ఎల్గూరి దశరథ, రావుల నాగరాజు,రావులజాని, మానుపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలపరిధిలోని అడివెంల గ్రామంలో ఈజీఎస్ నిధుల కింద మంజూరైన సీసీరోడ్డు నిర్మాణపనులకు ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాండ్లపద్మవెంకటయ్య, వార్డుసభ్యులు మద్దిఅంజయ్య, మాదగాని అంజయ్య, ఫీల్డ్‌అసిస్టెంట్ గంగ,పంచాయతీ కార్యదర్శి మహాలక్ష్మీ పాల్గొన్నారు.

మంత్రి సారథ్యంలో సూర్యాపేట నియోజకవర్గ అభివృద్ధి

నవతెలంగాణ-చివ్వెంల

మంత్రి జగదీశ్‌రెడ్డి సారథ్యంలోని సూర్యాపేట నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు అన్నారు.బుధవారం వట్టిఖమ్మంపహాడ్ కాంగ్రెస్, బీజేపీలకు చెందిన గోగుల వీరబాబు,గోగుల నరేష్, గ్యారబాబు, జంపాలసంతు, తాటి నాగార్జున, బండారుసాయి, పొన్నం సందీప్,జంపాల రాంబాబు, చిలక వెంకటేష్,బోరయలమంచి జంపాల సైదులు,గోగుల నరేష్, జంపాలసాయి, జంపాలసాగర్,గోగుల మహేష్, గోగుల స్వామితో పాటు 30 మందిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలకొండ కరుణ శ్యాంసన్,బీఆర్ఎస్ మండలఉపాధ్యక్షులు రావిచెట్టు సత్యం, మండల కోఆప్షన్‌సభ్యులు షేక్‌దస్తగిరి, గ్రామఅధ్యక్షులు మున్న సైదులుయాదవ్, పబ్బునాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

నవతెలంగాణ-సూర్యాపేట

టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభపై ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి, ఆయన అనుచరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.భూపాలపల్లి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డికి రాజకీయ భిక్ష పెట్టిందేనన్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు.దాడికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం 2023 సంవత్సర డైరీని బుధవారం అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు చేతులమీదుగా ఆవిష్కరించారు.అనంతరం జర్నలిస్టుల సంఘం తరపున అదనపుకలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, డైరీ అందజేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర కోఆర్డినేటర్ తూడి జనార్ధన్ మాట్లాడారు.రాష్ట్రంలో మున్నురుకాపు జర్నలిస్టుల ఐక్యతను చాటి చెప్పేందుకు జర్నలిస్టుల డైరీని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆవిష్కరిస్తున్నట్టు తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా ఇండ్లు, హెల్త్‌కార్డుతో పాటు ప్రతి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందించేందుకు తమ సంఘ ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏనుగుల వీరాంజనేయులు, ఆర్గనైజర్ సెక్రెటరీ బుక్క రాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కు ఫణీంద్ర, జర్నలిస్టులు శ్రీనివాస్, గట్టు అశోక్, చెంచల లక్ష్మణ్, శ్రావణ్,చల్లా రామారావు,బుక్కఉపేందర్, ఆవుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు.నీటి సరఫరాలో ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులకు ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు.గ్రామాల్లో వేసవిలో నీటిఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు.పంచాయతీరాజ్,ఆర్అండ్‌బీ పెండింగ్‌రోడ్లను త్వరగతిన పూర్తి చేయాలన్నారు.కరెంటు సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.ఆయా శాఖల్లో పెండింగ్‌లో ఉన్న పనులు కలెక్టర్ నిధులను మంజూరు చేశారన్నారు. వాటిని పూర్తి చేయాలని సూచించారు.విద్యుత్ శాఖలో పెండింగ్‌లో ఉన్న అర్జీలు పరిష్కరించాలన్నారు.గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఉపాధి హామీచట్టం కింద నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో గ్రామాలలో సీసీ రోడ్లకు మంజూరయ్యాయని తెలిపారు.ప్రతి గ్రామానికి రూ.లక్షల నిధులు మంజూరై గ్రామాలలో పనులు జరుగుతున్నాయన్నారు.గ్రామాలకు గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు మంజూరయ్యాయని,పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.నియోజకవర్గంలో రూ.25 కోట్లతో బీటీరోడ్లకు నిధులు మంజూరయ్యాయని గుర్తు చేశారు.ఈ రోడ్ల వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచించారు.రూ.కోట్లతో పంచాయతీరాజ్ రోడ్ల మరమ్మతులు చేపడుతున్నారన్నారు.ఆర్అండ్‌బీ, బీటీరోడ్లకు రూ.25 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.రోడ్లు,గ్రామ పంచాయతీ భవనాలు,ఉపాధి హామీ చట్టం కింద సీసీ రోడ్లను మార్చి చివరి నాటికి నాణ్యతతో పూరి చేయాలని కోరారు.అనంతరం పట్టణపరిధిలోని లక్ష్మీపురం కాలనీ ,శ్రీరంగపురం, అశోక్ నగర్, బాలాజీ నగర్, మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన 16 మంది లబ్దిదారులకు జీవో 58, 59 కింద ఇంటి పట్టాలను వారు అందించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ హేమంత్‌పటేల్, ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపీపీలు చింత కవితరాధారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు,యలక బిందు నరేందర్‌రెడ్డి, యాతాకుల జ్యోతి మధుబాబు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మ మధుసూదన్ పాల్గొన్నారు.



వర్గీకరణ సాధించి అమరవీరులకు అంకితం చేస్తాం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎస్సీ వర్గీకరణ సాధించి మాదిగ అమరవీరులకు అంకితం చేస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు మాదిగలు అన్నారు.బుధవారం మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ పట్టణ ఇన్‌చార్జి ఏపూరి సత్యరాజు మాదిగ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ పోరాటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఎందరో మాదిగ ఉద్యమవీరులను కోల్పోయామన్నారు. రానున్న రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని ఉధృతం చేసి వర్గీకరణను సాధిస్తామన్నారు.మాదిగ రిజర్వేషన్లను సాధించి అమరవీరులకు అంకితం చేస్తామన్నారు.ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మాదిగలకు ఇచ్చిన హామీని అమలుచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ ఇన్‌చార్జి ఏపూరి సత్యరాజుమాదిగ, రాష్ట్ర నాయకులు ఎలమర్తిరాము, కొండపల్లి ఆంజనేయులు, చుక్క గోపి, కంపాటి ప్రసాద్, మీసాల సుధాకర్, పాముల శ్రవణ్, కంపాటి పాపయ్య, తడికమళ్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

టాటా ఏసీ బోల్తా

- డ్రైవర్‌కు స్వల్పగాయాలు

నవతెలంగాణ-చివ్వెంల

టాటా ఏసి వాహనం టైర్ పంచరై బోల్తా పడి డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.ఈ సంఘటన బుధవారం మండలంలోని బండమీది చందుపట్ల శివారులో జాతీయ రహదారి 365 పై చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం టాటా ఏసీ వాహనం పత్తిలోడుతో సూర్యాపేట నుంచి ఖమ్మం వైపు వెళ్తుండగా చందుపట్ల శివారులో టైర్ పంచరై బోల్తా పడింది.దీంతో డ్రైవర్ శేషగిరికి స్వల్ప గాయాలయ్యాయి.ఈ సమయంలో మరోవాహనం రోడ్డుపై లేకపోవడంతో ప్రమాదం తప్పింది.క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు.



రాఘవపురంలో 'కంటివెలుగు'

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని రాఘవపురం గ్రామంలో మూడవ రోజు కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుం.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండాల గంగులు, వైద్యాధికారి నాగలక్ష్మి వైద్య సిబ్బంది సీత, రాజేంద్రప్రసాద్, ప్రశాంతి, చామంతి, సుచరిత, రాధిక, ఆశావర్కర్లు ఎస్.జానకమ్మ, కె.జ్యోతి, సీహెచ్.జానకమ్మ, కె.పద్మ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదును జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

ఇంటింటికి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ,సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి నాతాల రాంరెడ్డి అన్నారు.బుధవారం స్థానిక శాంతినగర్ వద్ద పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపుమేరకు ఇంటింటికి టీడీపీసభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కరణల వల్లే తెలంగాణలో స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలు వచ్చాయన్నారు.హైదరాబాదును చంద్రబాబునాయుడు అభివృద్ధి చేయడం వలనే ఆర్థికవనరులు సమకూరు తున్నాయన్నారు. అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ ప్రజలకు తమ పార్టీ హయాంలో సంక్షేమ పథకాలలో న్యాయం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షులు ధరావత్ వెంకన్ననాయక్, సూర్యాపేట రూరల్ మండలఅధ్యక్షులు చౌడోజు వీరాచారి, పెన్‌పహాడ్ మండలఅధ్యక్షులు వంశీ, ప్రధాన కార్యదర్శి అలీ, కారింగుల సైదమ్మ, గోవిందాచారి, గాజుల వెంకన్న, సైదులు, లక్ష్మీనర్సింహ పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు

నవతెలంగాణ-సూర్యాపేట

అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని 23వ వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్య జాని అన్నారు. బుధవారం స్థానిక 23 వ వార్డులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తులపై నిర్వహించిన వార్డు సభలో ఆమె మాట్లాడారు.ఇప్పటికే వార్డుకు చెందిన 137 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.వార్డు సభలో దరఖాస్తుదారుల పేర్లను ప్రవేశపెట్టగా అభ్యంతరాలు రాలేదన్నారు.అర్హులైన వారి నుండి ఇప్పటికైన దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి ఏ ప్రకాష్, డిప్యూటీ తహసీల్దార్ జాన్‌అహ్మద్, జూనియర్ అసిస్టెంట్ రాంచంద్రయ్య, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు చాగంటి అయ్యన్న, వార్డు మహిళా అధ్యక్షురాలు చింతమల జ్యోతి, ఇరుగు నవీన్, రాజు, గంగుల్, మాతంగి మహేష్, సతీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల లోన్లకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

వికలాంగులు 40శాతంపైన వైకల్యం గల 21 ఏండ్ల నుండి 55 ఏండ్లలోపు వారు దరఖాస్తు చేసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధానకార్యదర్శి యండి.జహీర్‌బాబా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాకు 31 యూనిట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. దరఖాస్తు TSOBMMS.cgg.gov.in అనే వెబ్‌సైట్ ఈనెల 6వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసేటప్పుడు సదరం సర్టిఫికెట్, కులం,ఆదాయం సర్టిఫికెట్,ఆధార్ కార్డ్,రేషన్‌కార్డ్, విద్యార్హతల సర్టిఫికెట్,2పాస్ ఫొటోలు వెంట తీసుకెళ్లాలన్నారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మత రాజకీయాలకు సీపీఐ వ్యతిరేకం

హుజూర్‌నగర్ :మతరాజకీయాలకు సీపీఐ పార్టీ వ్యతిరేకమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.బుధవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మతతత్వ రాజకీయాలకు పాల్పడుతున్న బీజేపీని హఠావో దేశ్‌కి బచావో నినాదానికి సీపీఐ కట్టుబడి ఉందన్నారు.కమ్యూనిస్టులు మతాన్ని నమ్మకపోయినా నమ్మే వారి విశ్వాసాన్ని హక్కుగా గుర్తిస్తారన్నారు.వైద్య విద్యార్థి ప్రీతి మృతిని లవ్ జిహాద్‌గా బీజేపీ ప్రకటించడాన్ని తప్పుబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర వర్గ సభ్యులు ఎల్లావులరాములు,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కేంద్రం పెంచిన వంటగ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచుతున్న వంటగ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు బుధవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.8 ఏండ్ల కింద రూ.400 ఉన్న వంటగ్యాస్ సిలిండర్ కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా రూ.1160 పెరిగిందన్నారు.దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ విధానం చూస్తుంటే మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి పై వంట చేసి కన్నీరు తెచ్చేలా ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేనివిధంగా మనదేశంలో అధిక ధరకు వంటగ్యాస్ ధర పెంచడం సిగ్గుచేటని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరకు వ్యతిరేకంగా జరిగే ప్రజా ఉద్యమాలలో పేద,మధ్యతరగతి ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఇంటి ఎదుట ఆటో కార్మికుల బైటాయింపు



8 నుంచి శ్రీసీతారామ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు

నవతెలంగాణ-మోత్కూరు

మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజారులోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీ సీతారామ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు ఈనెల 8 నుంచి 10 వరకు నిర్వహించనున్నట్టు ఆలయ పూజారి పారునంది సూరిబాబుశర్మ తెలిపారు. విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం ఆలయ ఆవరణలో ఎస్ఐ వి.జానకిరాంరెడ్డి చేతుల మీదుగా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8న గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీవస్థాపన, రుత్విగ్వరణం, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం ఊరేగింపు ఉంటుందని, 9న గ్రామ ప్రదక్షిణ, అగ్రిప్రతిష్ట జలాధివాసం, మంత్రపుష్పం, దేవతాహవనం, మంగళహారతులు, చండీహోమం, సుదర్శన హోమం, 10న ఉదయం 7.20కి యంత్ర ప్రతిష్ట, శ్రీ సీతారామలక్ష్మణ సమేత విగ్రహ స్థాపన, శ్రీ రామచంద్రస్వామి కల్యాణోత్సవం, మధ్యాహ్నం 2 గంటలకు మహాఅన్నదాన సహపంక్తి భోజనంఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దం రామనర్సింహారెడ్డి, కాయితాల నర్సిరెడ్డి, పల్లెర్లవెంకన్నగుప్త, దంతూరి కృష్ణ, పోచం కన్నయ్య, బిళ్లపాటి గోవర్ధన్ రెడ్డి, సకినాల వివేక్, దంతూరి భాను, దామరోజు నవీన్ చారి, పుల్కరపు వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆరుట్ల ఫౌండేషన్ ద్వారా చేతి కర్రలు పంపిణీ

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని మండలం రఘునాథపురం గ్రామంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలాదేవి జ్ఞాపకార్థం ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీల ,ఆరుట్ల శ్రీకాంత్ రెడ్డి దాదాపు 300 మంది వృద్ధులకు చేతి కర్రలను ఉచితంగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుట్ల రాంచంద్రారెడ్డి కమలాదేవి జ్ఞాపకార్థం వృద్ధులకు చేతి కర్రల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గ్రామ పెద్దలు ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామ సర్పంచ్ గాడి పెళ్లి శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా నాయకులు కొల్లూరు రాజయ్య, మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, రాజాపేట టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు ,ఫౌండేషన్ సభ్యులు శ్రీధర్ చేనేత సంఘం నాయకులు కటక వెంకటేష్ గంజి పాండు వార్డు మెంబర్లు బింగి పాండు బల్ల మురళి పులి మనమ్మ గుజ్జ రామచంద్రం నాగపురి కర్ణాకర్ మార్కశివ గౌడ్ మిట్ట కార్తిక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్‌వి బూటకపు మాటలు

నవతెలంగాణ- ఆలేరురూరల్

తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ బూటకపు మాటలకు కాలం చెల్లిందని బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ అన్నారు.. బుధవారం మండలంలోని దిలావర్ పూర్ గ్రామంలో ప్రజా గో స బిజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు బైరపాక స్వామి నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ మాటలు తెలంగాణ ప్రజలు ఇగ నమ్మబోరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ రెడ్డి, ఎల్లేష్ ,చంద్ర శేఖర్ రెడ్డి ,రవీందర్ ,కుమార స్వామి, ఉపేందర్ ,బాలరాజు ,పాండురంగారెడ్డి, సత్యనారాయణ, వీర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎల్.కమల

నవతెలంగాణ -రామన్నపేట



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రధానాచార్యులుగా డా. ఎల్. కమల బుధవారం బాధ్యతలను స్వీకరిం చారు. నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రసాయనశాస్త్ర అధ్యాపకురాలుగా పనిచేస్తున్న డా.ఎల్.కవలకు పదోన్నతి కల్పిస్తూ కళాశాల విద్యాశాఖ కమీషనర్ రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులుగా నియమించారు. ప్రధానాచార్యులుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న తెలుగు శాఖాధ్యక్షులు, అసోసియేషియేట్ ప్రొఫెసర్ డా.బెల్లి యాదయ్య నుండి ప్రధానాచార్యులుగా బాధ్యతలు స్వీకరించిన డా. ఎల్. కమల మాట్లాడుతూ ఇటీవల న్యాక్ బి ప్లస్ గ్రేడు సాధించి అన్నిహంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి, గుణాత్మక సేవలందిస్తున్న కళాశాల పురోభివృద్ధికి తనవంతుగా మరింత కృషిచేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డా.ఎల్.కమలకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, ఏఓ మంజర్, జాఫ్రి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, పూర్వవిద్యార్థుల సంఘం, తల్లిదండ్రుల కమిటీ, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

- ఆటోలను కొండపైకి రాకరించడంతో రోడ్డున పడ్డ ఆటో కార్మికుల కుటుంబాలు

నవతెలంగాణ - యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఇంటి ముందు బైటాయించారు. ఆటోలను సుమారుగా ఏడాది నుంచి కొండపైకి అనుమతి నిరాకరించడంతో రోడ్డున పడ్డ ఆటో కార్మికుల కుటుంబాలు ఉపాధి లేక రోడ్డున పడ్డామని కొండపైకి ఆటోలు అనుమతించాలని నిరసన తెలిపారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవస్థానం ఈవో, సీఎంతో మాట్లాడానని, అయినా ప్రయో జనం లేదని తెలిపారు. కొండపైన ఉద్యోగాలలో ఆటో కార్మికుల కు ఉద్యోగాలు ఇచ్చి అండగా నిలవాలని చాలా ప్రయత్నం చేశాను అధికారులు ఒప్పుకోకపోవడంతో ఈ ప్రయత్నం ఫలించలేదని తెలిపారు. ఇంకేదైనా ఉపాధి చూసుకోవాలనిని సలహా ఇచ్చారు.

నట్టల నివారణా మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -రామన్నపేట

సీజనల్ లో వచ్చే వివిధ రకాల వ్యాధుల బారిన పడకుండా మేకలను, గొర్రెలను, జీవాలను కాపాడుకోవడానికి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ సూచించారు. బుధవారం మండలంలోని నీర్నెముల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీవాలకు ప్రభుత్వం అందచేస్తున్న ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ జీవాలకు వచ్చే రోగాలనుండి వాటిని కాపాడుకొనేందుకు గొర్రెల, మేకల పెంపకం దారులు అవగాహన కలిగి ఉండాలని, జీవాలకు ఏదైనా సమస్య ఉన్నదని గ్రహిస్తే వెంటనే పశు వైద్యులను సంప్రదించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు యాదయ్య, గోపాలమిత్ర పి. సురేష్, సుజాత, రైతులు, లబ్ధిదారులు చల్ల యాదయ్య, దాసరి మల్లయ్య, కన్నెబోయిన లింగయ్య, చల్ల ముత్యాలు, నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లా నీళ్లు రాక ప్రజలు తీవ్ర అవస్థలు

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణంలో ఆబాది ప్రాంతం సంబంధించి హైదరాబాద్ చౌరస్తా బాగాయత్ పాఠశాల ఆవరణలో ఉన్న మున్సిపల్ సంబంధించిన ఓవరేడ్ వాటర్ ట్యాంక్ లోకి నీళ్లను సప్లై చేసే మాన్యువల్ చెడిపోయి ఆబాది ప్రాంతం సంబంధించి సుమారు 26,25,24,23,22,21,10,9 వార్డులలోకి మూడు రోజులు నుండి నల్లాల ద్వారా వచ్చే మంచినీళ్లు సప్లై కాకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ పాలకపక్ష చైర్మెన్ పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ నిరసన వ్యక్తం చేశారు. 23వ వార్డు ప్రజలకు గత నాలుగు రోజుల నుండి మంచినీటి నల్ల నీళ్లు సప్లై కాకపోవడం వల్ల మున్సిపల్ ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ద్వారా మంచినీళ్లు సప్లై చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు పాల పాలకపక్షం చైర్మన్ వెంటనే స్పందించి హైదరాబాద్ చౌరస్తా వాటర్ ట్యాంక్ సంబంధించిన మాన్యువల్‌ను వాళ్లను బాగుచేయించి ప్రజలకు మంచినీళ్లు వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు దర్గాయి రమేష్, జహంగీర్, బర్రె కిషన్, ఓంకార్ రాజు, మహిళలు సంగీత, ప్రమీల, సుశీల, లక్ష్మి, ఎల్లమ్మ స్వాతి, పున్నమ్మ, నాగరేఖ, పాల్గొన్నారు.

బాటా షోరూమ్ ప్రారంభం



నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రిన్స్ మెడికల్ షాప్ పక్కన ఏర్పాటు చేసిన బాటా షోరూమ్‌ను బుధవారం పద్మ శ్రీ మిలిండికాంబ్లే చైర్మెన్ డీసీసీఐ పద్మ నర్రా రవికుమార్, మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు. ఎడ్ల రాజేందర్ రెడ్డి. నల్ల సూర్య ప్రకాష్. డా మీసాల మల్లేష్ చిలకమారి గణేష్,ఎం అరుణ్ కుమార్ డిక్కీ నెక్ట్ జెన్ కన్వీనర్. నల్ల దీపక్.ఇడి శామ్ సుందర్ పాల్గొన్నారు.

కేర్చిపల్లిలో కంటి వెలుగు

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని కేర్చిపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు ప్రారంభించారు. ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, వివిధ పార్టీ నాయకులు, హనుమాన్ యూత్ సభ్యులు, అంగన్వాడి టీచర్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. అటెండ్ అయిన మెడికల్ ఆఫీసర్స్ వెల్వర్తి అనూష, నవ్య రెడ్డి, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ మానస, మరియు శ్రావణి, అండ్ స్టాప్, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం డాక్టర్ బాబు జగ్జివన్ రాం విగ్రహం వద్ద జిల్లా కన్వీనర్ దుబ్బ రామకృష్ణ మాదిగ ఇటుకల దేవేందర్ మాదిగ అధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ జిల్లా కన్వీనర్ దుబ్బ రామకృష్ణ మాదిగ పియంసి కన్వీనర్ సిర్పంగా శివలింగం, బర్రె సుదార్శన్ దండు నరేష్ సున్నం నర్సింహ, ఎంఇఎఫ్ నాయకులు ఎర్రోళ్ల జహంగీర్ బట్టు మహేందర్ గుర్రాల శ్రీనివాస్ పుట్ట గిరీష్ మహేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

'వైద్య ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం'

నవతెలంగాణ -బీబీనగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోచంపల్లి కూడలి వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు ఉచిత నమోదు కార్యక్రమాన్ని పిఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసి ప్రారంభించారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు పథకం ప్రవేశపెట్టినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకొని ప్రజలకు అన్యాయం చేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్ రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంకురి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసమోని వెంకటేష్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్, అసెంబ్లీ కన్వీనర్ బొమ్మగాని విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి మూడు లక్షలు విరాళం అందజేత

బీబీనగర్ మండల కేంద్రంలో నిర్మితమవుతున్న సీనియర్ సిటిజన్స్ భావన నిర్మాణానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు మూడు లక్షల రూపాయల విరాళంగా బుధవారం అందజేశారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ కోసం భవనం నిర్మించడం హర్షనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసుల సత్యనారాయణ గౌడ్, బొర్ర లింగారెడ్డి, ఎర్రోళ్ల యాదగిరి, పిట్టల అశోక్, పొట్ట నవీన్ సంకూరి శ్రీకాంత్, వెంపటి సుదర్శన్, పరంకుశం, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో కంటి వెలుగు తనిఖీ

నవతెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని రామచంద్రపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందత్వ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం క్యాంపు నిర్వహణ క్యాంపు పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ రమ దేవీ, సాయి కృష్ణ, , శివాని, ఉమ, సునంద, ఆశ కార్యకర్తలు పుష్ప, పద్మ, మంగమ్మ, లూథియా, రామ తార పాల్గొన్నారు.



చిర్రగూడూర్‌లో కంటి వెలుగు

నవతెలంగాణ -అడ్డగూడూర్

మండల పరిధిలోని చిర్రాగూడూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య బుధవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఅంజయ్య , స్థానిక ఎంపీటీసీ పాశం యాదమ్మ సత్యనారాయణ , గ్రామ సర్పంచ్ ఖమ్మం పాటి. పరమేష్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరాముల నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి మార్త నరేష్, వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ , వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది , ఆశ వర్కర్లు , గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి అండగా ఉంటా

నవతెలంగాణ- ఆలేరు టౌన్

మృతుడి కుటుంబానికి అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వా విప్పు, శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నాలుగో వార్డుకు చెందిన గుడారపు లక్ష్మణ్ కుమారుడు గుడారపు బన్నీ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని గొంగిడి సునీత పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేశం, ముదిగొండ శ్రీకాంత్, మృతుడి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వికలాంగుల దరఖాస్తు గడువు 6వతేదివరకు పొడిగింపు

నవతెలంగాణ- భువనగిరి రూరల్

తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల జీవితంలో స్థిరపడడానికి బ్యాంకుల ద్వారా సబ్సిడీతో కూడిన రుణం ఆర్థిక సహాయం అందజేయుటకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి 28వ తేదీన ఉన్న గడువును మార్చి ఆరవ తేదీకి పొడగించినట్లు జిల్లా మహిళా, శిశు ,వికలాంగుల, వయోవృద్ధుల శాఖ అధికారి కృష్ణవేణి తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు టీఎస్ ఓబిఎంఎంఎస్. సిజిజి.జిఓవి. ఐ ఎన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

వరంగల్ కాకతీయ వైద్య కాలశాల విద్యార్థిని డాక్టర్ ధరావత్ ప్రీతి మృతికి కారణమైన కారకులను కఠినంగా శిక్షించాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క,మండలకార్యదర్శి కలంచర్ల శ్రీను డిమాండ్ చేశారు.మండలపరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ లో మంగళవారం రాత్రి పీఓడబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు సిట్టింగ్‌జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని,ధరావత్ ప్రీతి మృతికి కారణమైన మహ్మద్‌సైఫ్ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొరివి మంగమ్మ,ఈరమ్మ లక్ష్మీ, యాకుబి, బక్కమ్మ, కళ్లంచర్ల, ఎల్లయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

- సైకిళ్లను ఉపయోగించుకొని సదుపాయం మరింత శ్రద్ధ కనబరచాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ -భువనగిరి రూరల్

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు అయిత రాములు, సుధేష్ణ దంపతులు బుధవారం నాడు తమ వివాహ మహోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా వలిగొండ మండలం అర్రూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ చెందిన ఐదు మంది విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఇంకా మరిన్ని సేవలు అందించాలని అన్నారు. విద్యార్థినిలు సైకిళ్లను చక్కగా వాడుకొని చదువుపై మరింత శ్రద్ధ కనబరచాలని అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం నాగేశ్వర చారి, యాదాద్రి భువనగిరి వాసవి క్లబ్ అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్, కోశాధికారి మిఠింటి భాస్కర్, ఇరుకుల రామకృష్ణ, ఉపాధ్యాయులు రమేష్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం బస్సు పున:ప్రారంభం



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ఇబ్రహీంపట్నం నుండి బండాలేమూరు మీదుగా నారాయణపురం వరకు బస్సును బుదవారం పునరుద్ధరించారు.ఈ బస్సు గతంలో 5 సంవత్సరాలు నడిచింది. రోడ్డు చెడి పోవడంతో 3 ఏండ్ల క్రితం ఆపేశారు.ఇటీవల రోడ్డు ను మరమ్మత్తు చేయించారు. ఈ బస్సును తిరిగి నడపాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను ఆర్టీసీ అధికారులను కలిశారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ సానుకూలంగా స్పందిస్తూ బస్సును నడిపాలని ఇటీవల ఆదేశాలు ఇవ్వడంతో బుధవారం ఇబ్రహింపట్నం ఆర్టీసీ డిపో నుంచి బస్సును పునర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా బండలేమూరు మాజి సర్పంచ్ పోచమోని కృష్ణ మాట్లాడుతూరంగారెడ్డి జిల్లా మంచాల మండలం బండలేమూరు నుండి యాధాద్రి జిల్లా నారాయణపూర్ మండలం పొర్లగడ్డ తండ రోడ్డు రెండు గ్రామాలకే కాకుండా రెండు మండలాల్లోనీ అనేక గ్రామాలకే కాకుండా వివిధ మండలాలు అనేక గ్రామాలు గిరిజన తండాలు రంగారెడ్డి జిల్లాలోని మంచాల, యాచారం ఇబ్రహీంపట్నం మండలాల్లోని అనేక గ్రామాలు గిరిజన తండాలకు బంధుత్వాలు ఉన్నాయన్నారు.నిత్యం ఈ గ్రామాల ప్రజలు రాకపోకలు జరుగుతాయన్నారు.మళ్లీ ఈ బస్సును పునప్రంబించడం తో రవాణా సౌకర్యం ఏర్పడిందని చెప్పారు. బస్సును పునప్రంబించిన ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.మళ్లీ బస్సు రావడంతో ఈ ప్రాంత ప్రజల సంతోషం వ్యక్తం చేస్తూ న్నట్లు చెప్పారు.

విద్యుత్ వృథాను అరికట్టాలి



నవతెలంగాణ -ఆలేరుటౌన్

విద్యుత్ వృథాను అరికట్టాలని స్థానిక నాయకులు బందెల సుభాష్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. పట్టణంలో పలు వీధులతో పాటు ప్రధాన రహదారి వెంట పగలు విధి దీపాలు వెలుగుతూ విద్యుత్ వృధా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన విద్యుత్ వృధా అవ్వడమే కాకుండా రైతులకు వ్యవసాయానికి కరెంటు కొరత వలన పంటలు ఎండిపోతూ, చిన్నాచితక వ్యాపారస్తులకు విద్యుత్ అందక కోత వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులలో వీధిదీపాల వల్ల విద్యుత్ వృధా చేయడం మున్సిపాలిటీ,విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. దీనివలన వీధిలైట్ల మన్నిక కాలం తక్కువ అవుతుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పరంగా వీధిలైట్లకు టైమర్లు వినియోగించుకోవడం లేదని, ఇకనైనా వీధిలైట్లకు టైమర్లు లేని వాటికి టైమర్లు బిగించి సమయానుకూలంగా లైట్లు వెలిగి విధంగా ఏర్పాటుచేసి, విద్యుత్ ఆదా చేయాలని కోరారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధర్నా

నవతెలంగాణ -భువనగిరి రూరల్



భువనగిరి మండలం అనంతారం గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్టెమ్ ల్యాబ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ చే ప్రారంభించబడిన ప్రారంభోత్సవ శిలా పలకమ్ పైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేరు పెట్టకుండా అగౌరవపరిచి , ప్రొటోకాల్ పాటించని జిల్లా అధికారుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ ,23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్ కుమార్ గౌడ్, ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షులు దండు నరేష్, యువజన కాంగ్రెస్ పట్టణ నాయకులు పోత్నక్ సత్య శివప్రసాద్ , పట్నం ప్రణీత్, ఐలాపురం బాబు, పిట్టల వెంకటేష్ బట్టు మహేందర్ ఎర్ర మహేష్ పల్లె పార్టీ నరసింహ నవీన్ పాల్గొన్నారు.

మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో జిల్లా రెండవ మహాసభ మార్చి 5న జరుగుతున్న సందర్భంగా భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జగ్జీవన్ రామ్ సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గంధం వల్ల బాలరాజు,, ప్రధాన కార్యదర్శి బొడ్డు నర్సింగరావు మల్లేశులు కోరారు. అనంతరం మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ ,సంపత్ ,రాములు ,భాస్కర్ ,అంజయ్య మహేష్, లింగం, అంజయ్య, రమేష్ ,బాలకృష్ణ, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, వెంకటరమణారెడ్డి దిష్టిబొమ్మల దహనం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

భూపాలపల్లి నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై దాడికి నిరసనగా బుధవారం ఆలేరులో. మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ ,భూపాల్ పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి దిష్టిబొమ్మ దాహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్ మండల అధ్యక్షులు సుంకర విక్రమ్ , రాఘవపురం , ఎంపీటీసీ ప్రశాంత్ ఆలేరు టౌన్ అధ్యక్షులు జావేద్, వార్డు యూత్ అధ్యక్షులు జల్లి నాగరాజు, యూత్ టౌన్ ఉపాధ్యక్షులు కాసుల భాస్కర్, కర్రె మహేష్ , తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

వలిగొండ రూరల్ :మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ఎన్నారై ఫైళ్ల వెంకట్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న శ్రీ కట్ట మైసమ్మ దేవతకు గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ పున:నిర్మాణానికి భూమి పూజ పురోహితులు ఆదిత్య శర్మ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మొగిలి పాక నరసింహ, ఉపసర్పంచ్ మెట్టు కొండల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఫైళ్ల రాజవర్ధన్ రెడ్డి, చెరుకు శివయ్య గౌడ్, ఫైళ్ల మోహన్ రెడ్డి, బొక్క బుచ్చిరెడ్డి, కోమ్మగాని జంగయ్య, బాలకృష్ణ, ఎల్లస్వామి, కిష్టయ్య, శంకరయ్య, పరిపూర్ణాచారి స్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులకు ఘననివాళి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ఎస్సీ వర్గీకరణపై హామీ ఇచ్చి కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న పార్టీపై మాదిగలు ఆగ్రహానికి గురై గాంధీభవనంపై దాడి చేసిన ఘటనలో ప్రమాదావశాత్తు తీవ్రంగా గాయపడి మృతి చెందిన పొన్నాల సురేంద్రమాదిగ,దామోదర్‌మాదిగ,మహేష్‌మాదిగ,భారతిమాదిగ చిత్రపటాలకు పూలమాలవేసి బుధవారం తిరుమలగిరి మండలకేంద్రంలోని చౌరస్తాలో నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్నమాదిగ మాట్లాడారు.ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఎస్సీ వర్గీకరణపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న పార్టీ వైఖరికి నిరసనగా గాంధీభవన్‌పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశాత్తు కాలి తీవ్ర గాయాలతో మార్చి ఒకటవ తేదీన మృతి చెందాడన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, మహాజన సోషలిస్ట్ ఎంఎస్పీ ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను మాదిగ, జంబుద్వీప జన సమితి రాష్ట్ర కన్వీనర్ ఫత్తేపురం యాదగిరి, గోపాల్ దాసు, రంజిత్, గద్దల అనుదీప్, బోడ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎస్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్‌బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ఎస్సీ వర్గీకరణ పై హామీ ఇచ్చి కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ మాదిగల ఆగ్రహానికి గురై గాంధీభవన్‌పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశాత్తు తీవ్రగాయాలై మృతి చెందిన పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ,భారతి మాదిగ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మేడి కృష్ణ మాదిగ, సీనియర్ నాయకులు ములకలపల్లి రవిమాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి బత్తుల వెంకటరామయ్య, మాదిగ చెరుకుపల్లి, కిరణ్ మాదిగ,మిరియాల, చిన్ని, పాల్వాయివెంకటేష్‌మాదిగ ,ములకలపల్లి మధు, మాదిగ కొప్పుల, కళింగరెడ్డి, తిప్పర్తి గంగరాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

భగ్గుమన్న కాంగ్రెస్ విభేదాలు

నవతెలంగాణ- కోదాడరూరల్

హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభం సందర్భంగా కోదాడలో నిర్వహించిన నల్గొండ పార్లమెంటరీ పార్టీ సమీక్షలో కాంగ్రెస్‌లో విభేదాలు బుధవారం భగ్గుమన్నాయి.టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వర్గం ఈ సమీక్ష సమావేశానికి హాజరు కాలేదు.నల్గొండ పార్లమెంటరీ సమావేశం కోసం 8 నియోజకవర్గాలకు చెందిన లీడర్లకు ఆహ్వానం పంపారు. వీరిలో రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన చెరుకు సుధాకర్, అద్దంకి దయాకర్, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, దుబ్బాక నర్సింహారెడ్డి, బీర్ల ఐలయ్య, బత్తుల లక్ష్మారెడ్డి హాజరు కాలేదు.దీంతో మీటింగ్‌కు ఉత్తమ్‌వర్గానికి చెందినవారు మాత్రమే వచ్చారు. సూర్యాపేట నియోజకవర్గం నుంచి రేవంత్ అనుచరుడు పటేల్ రమేష్‌రెడ్డి పాల్గొనగా, అతనికి మాట్లాడే అవకాశం ఇవ్వకపోగా సమాధానం కూడా చెప్పకపోవడంతో ఆందోళన మొదలైంది.రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే



సమక్షంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సూర్యాపేట నియోజక వర్గ లీడర్ల మధ్య వివాదం చెలరేగింది. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఇతర పార్టీల నుంచి వచ్చిన లీడర్లు కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టిస్తున్నారని ఠాక్రేకు ఫిర్యాదు చేశారు. అప్పుడే అక్కడికి వచ్చిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ లోపలికి ప్రవేశించగా వారిని మీటింగ్‌హాల్ నుంచి బయటకు పంపారు.అక్కడే ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏఐసీసీ సెక్రెటరీ పరకాల వేణుగోపాల్‌తో పటేల్ రమేష్‌రెడ్డి, అతని అనుచరులు వాగ్వాదానికి దిగారు.

'కంటివెలుగు'పై ప్రత్యేక అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కోడూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టినకంటి వెలుగు కార్యక్రమంపై బుధవారం ప్రజలకు తెలంగాణ సాంస్కృతిక సారథి మేడిపల్లి వేణు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశు భ్రత, పర్యావరణ పరిరక్షణ, నీటిసంరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ



కార్యక్రమంలో వెన్నెల నాగరాజు, గడ్డంఉదయ్,పాలకుర్తి శ్రీకాంత్,పల్లెల రాము,పాక ఉపేందర్, పల్లెలలక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష పాల్గొన్నారు.

పీఆర్సీని ప్రకటించాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీని వెంటనే ప్రకటించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని జెన్కో సర్కిల్ కార్యాలయం ఎదుట జెన్కో ఉద్యోగులు భోజన విరామ సమయంలో శాంతియుత వాతావరణంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం పలువురు ఏపీసీ నాయకులు మాట్లాడుతూ...విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఆర్టిజన్లకు పర్సనల్ పే బేసిక్‌లో కలపాలని, అన్ లిమిటెడ్ మెడికల్ పాలసీ కల్పించాలని, సింగిల్ మాస్టర్ స్కేల్, స్పెషల్ గ్రేడ్ ఫోర్ మెన్ పోస్టులను మంజూరు చేయాలని,తక్షణమే పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం, ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ ఎం.యాసయ్య, కన్వీనర్ సంజీవరెడ్డి, కో చైర్మన్ కె.వి సత్యనారాయణ, కో కన్వీనర్ ఏ.ఎస్ సైజు, శ్రావణ్ కుమార్,నాగరాజు, అంజయ్య, రాము, సులక్ష్మి, కోటేశ్వరరావు, రామకృష్ణ, సుధాకర్, శ్రీకర్, హరి ప్రసాద్ నాగరాజన్, నర్సింహ, వలి, ధారబాబు తదితరులున్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- జేఏసీ జిల్లా చైర్మెన్ నేతకాని వెంకన్న

నవతెలంగాణ-సూర్యాపేట



1.04.2022 నుండి రావాల్సిన వేతన సవరణతో పాటు విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ జిల్లా చైర్మెన్ నేతకాని వెంకన్న డిమాండ్ చేశారు.రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో పీఆర్సీ కోసం బుధవారం స్థానిక డి ఈ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు.రావాల్సిన వేతన సవరణతో పాటు విద్యుత్ ఉద్యోగులకు సంబంధించి ఈపీఎఫ్ టు జీపీఎఫ్ ఆర్టిజన్ సమస్యలు, అందరికీ పెన్షన్ల సౌకర్యం, అన్ లిమిటెడ్ మెడికల్ సదుపాయం తదితర డిమాండ్లతో కూడిన నోటీస్‌ను మేనేజ్‌మెంట్‌కు అందజేశామని వివరించారు.సంస్థ యాజమాన్యం స్పందించక కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు.ఉద్యోగుల డిమాండ్ల మీద నిర్లక్ష్యానికి నిరసనగా ఆందోళన బాట పట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సురేష్, కోకన్వీనర్ దశరథరెడ్డి, వైస్‌చైర్మెన్ ఎల్.శ్రీనివాస్, డివిజన్ చైర్మెన్ అబ్దుల్‌రషీద్, యాదగిరినాయుడు, దయాకర్‌రెడ్డి, వెంకన్న, వెంకటనారాయణ, శ్రీనివాస్, రమేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న 'చలోఢిల్లీ'ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మోతె

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గుసైదులు కార్మికులకు పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎం.ఉపేందర్, కంకణాల అంజి, నార్ల రంగయ్య పాల్గొన్నారు.

సీసీరోడ్లు ప్రారంభించిన కౌన్సిలర్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి ఏడవ వార్డులో బుధవారం డాక్టర్ కోటాచలం ఆస్పత్రి వీధిలో కౌన్సిలర్ సరళ యాదవరెడ్డి సీసీరోడ్లను బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజమల్లు, రవీందర్‌రెడ్డి, సురేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రితోనే మండలం అభివృద్ధి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో మండలం అభివృద్ధి చెందిందని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండలపరిధిలోని చీదెళ్ల గ్రామంలో రెండవ విడత కంటివెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్యతో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జులకంటివెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరియుగంధర్, గుర్రం అమృతారెడ్డి, కీర్తి వెంకట్రావుగౌడ్, వెన్న గోపిరెడ్డి, జీపీ కార్యదర్శి సంజయ్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం నేరడ గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాలలో సుపరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లవకుమార్, ఎమ్మెల్యే తేజేష్ కుమార్, డీఈవో ఉమాదేవి, కలెక్టర్ మనీష్ కుమార్ ఎంఈఓ మణికంఠ అధికారులుగా పాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభినవ ఉపాధ్యాయులకు పూర్వ పాఠశాల విద్యార్థులైనటు వంటి 1988-89 బ్యాచ్ ఎస్ఎస్‌సి విద్యార్థులు అభినవ ఉపాధ్యాయులకు అధికారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.సత్తయ్య, ఉపాధ్యాయులు అర్ర రామలింగయ్య, మాధవి, లత తదితరులు పాల్గొన్నారు

దండుమైసమ్మ ఆలయ వద్ద షాప్‌లను తొలగిస్తున్న అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మండలపరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయం వద్ద రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా బుధవారం రోడ్డు వెంట ఉన్న షాపులను అధికారులు తొలగించారు.రోడ్డుపైకి అక్రమ నిర్మాణాలు షాపులు రావడంతో ఆలయం వద్ద భక్తుల రద్దీ పెరిగింది.ఇటీవల ఆలయ నిర్మాణం విస్తరించడం రోడ్డుపై ట్రాఫిక్ సమస్య పెరగడం కారణంగా ఇటీవల కలెక్టర్ ఆలయ పరిసరాలను పరిశీలించారు.ఆర్అండ్‌బీ రోడ్డుకు ఉన్న షాపులను కట్టడాలను వెంటనే తొలగించి ఆలయం సమీపంలో రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని ఆదేశించారు. బుధవారం ఆర్అండ్‌బీ, రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో షాపులను జేసీబీలు, ప్రొక్లయిన్లతో తొలగించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 20



ఏండ్లుగా ఆలయం ముందు షాపులు నడిపించుకుంటున్నామని, కనీసం ముందస్తు సమాచారం, నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా అధికారులు తొలగిస్తున్నారని బాధితులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్అండ్‌బీ రోడ్డు 100 ఫీట్ల వరకు విస్తరించి ఉందని, రోడ్డును ఆక్రమించిన షాపులు మాత్రమే తొలగించామని ఆర్అండ్‌బీ ఈఈ యాకుబ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమమాలిని, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, తుంగతుర్తి సీఐ నాగార్జునగౌడ్, ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి , ఆర్ఐలు రమేష్, అంజయ్య, సర్వేయర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం మండల వైద్యాధికారి సార సుల్తానా మండల కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నార్కట్ పల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇప్పటివరకు7474 మందికి దృష్టి పరీక్షలు నిర్వహించి రీడింగ్ గ్లాస్ఇచ్చిన వారి సంఖ్య...1213,ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్..185 మందికి అందజేయడం జరిగిందని చెప్పారు ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కోసం ఆర్డర్ చేసినవి...850 అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు కంటి వెలుగు అధికారి డాక్టర్ మనీష సిబ్బంది ఉన్నారు.



తెలంగాణ చెస్ టోర్నమెంట్ టాప్‌టెన్‌లో డీఏవీ విద్యార్థులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

41వ తెలంగాణ రాష్ట్ర ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ 2023 ఆర్గనైజ్డ్ బై తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం హైదరాబాద్‌లో నిర్వహించిన స్టేట్ లెవెల్ చెస్ టోర్నమెంట్ టాప్ టెన్‌లో అండర్ 11 బాలికల విభాగంలో నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని డీఏవీ పాఠశాలకు చెందిన విద్యార్థులు తపస్విని, ఏడవ ర్యాంకు, ఎన్.హేమ, 9వ ర్యాంకులో నిలిచారు. బాణాల వెంకటరెడ్డి మెమోరియల్ అండర్ 15 ఉమ్మడి జిల్లా లెవెల్ చెస్ టోర్నమెంట్ కోదాడ ఆర్గనైజ్డ్ బై ఎన్‌డీసీఏ కమిటీ చెస్ టోర్నమెంట్‌లో బాలికల విభాగంలో అండర్ 7విభాగంలో శాలిని క్షిప్రథమ బహుమతి, అండర్ 11 విభాగంలో లీసా సాయికి ద్వితీయ బహుమతి, అండర్ 13 జాయిస్ మెర్సికి, ద్వితీయ బహుమతి, అండర్ 13 రిత్విక కి తృతీయ బహుమతి అండర్ 15 అస్నామెర్సికి మొదటి బహుమతి బాలుర విభాగంలోఅండర్ 9 శ్రీశాంత్‌కి మూడవ బహుమతి, అండర్ 13 ప్రణీత్ రెడ్డి బెస్ట్ ప్లేయర్ బహుమతిని గెలుపొందారు. బహుమతులు గెలుపొందిన విద్యార్థులను టీఎస్ జెన్కో సీఈ వీ.మంగేష్ కుమార్, ఎస్ఈ బి.రఘురాం, సివిల్ ఎస్ఈ రామ కృష్ణ, జీవీఆర్ కే. ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ ఎ.భార్గవ, పీఈటీ ఎ.సాయికృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండలంలోని మాచనపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని నాగార్జునసాగర్ శాసన సభ్యులు నోముల భగత్ బుధవారం ప్రారంభించారు. అనంతరం అబంగాపురం, కేశవాపురం గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కేశవపురంకు చెందిన నిర్మటి చిన్న లింగారెడ్డికి ఇరవై వేలు, అభంగాపురం గ్రామానికి చెందిన శివకి ఇరవై వేల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేనీ విధంగా తెలంగాణ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పగిల్ల సైదులు, సర్పంచ్లు పద్మ శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరి యాదగిరిరెడ్డి, సరిత వెంకన్న, జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, ఎంపీటీసీ నరేందర్, మార్కెట్ డైరెక్టు ఖాసీం, దిలీప్‌కుమార్, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, డాక్టర్ రజిత, సూపరెండెంట్ సోమయ్య, ఏఎన్ఎంలు నాగలక్ష్మి, రోజా, అంగన్వాడి సిబ్బంది పద్మ, ధనమ్మ, సుజాత, ఆశా కార్యకర్తలు మల్లేశ్వరి, సైదమ్మ మంజుల, మహేశ్వరి, మంగమ్మ లక్ష్మి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని కుంకుడు చెట్టుతండ పులిచర్ల గ్రామాల్లో బుధవారం గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి, సర్పంచ్ సలహాదారులు రమావత్ చందు బాలల పరిరక్షణ కమిటీ జిల్లా అధికారి రమణి ఆధ్వర్యంలో భేటీ బచ్చా వో భేటీ పడా వో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాలల చట్టాల గురించి, వారి హక్కుల గురించి ఆడపిల్లలపై జరిగే అఘాయిత్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లను రక్షిద్దాం ఆడ పిల్లను చదివిద్దాం అనే జాతీయ నినాదంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలోనే పుష్టికరమైన సంపూర్ణ ఆహారం అందిస్తున్నామన్నారు. బాలికలు చదువుతోపాటు క్రీడా కళా రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ గౌసియాబేగం, ఉపసర్పంచ్ యల్లయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వరరావు, టీచర్ ఉమ అంగన్‌వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను తీసుకెళ్తే చర్యలు

నవతెలంగాణ-నల్లగొండ

ఆటోలు పరిమితికి మించి బడి పిల్లలను, ప్రయాణికులను తీసుకెళ్తే చర్యలు తప్పవని ఎస్పీ కే.అపూర్వరావు బుధవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. ముఖ్యంగా ఆటోలు బడి పిల్లలని, ప్రయాణికులను పరిమితికి మించి తీసుకెళ్తూ ప్రమాదాలకు కారకులవుతున్నారని తెలిపారు. ఎవరైనా పరిమితికి మించి బడిపిల్లను ప్రయాణికులను తీసుకెళ్తే వారి వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణ కోసం ప్రతి రోజూ క్రమం తప్పకుండా జిల్లా వ్యాప్తంగా సరియైన పత్రాలు, ట్రిపుల్ డ్రైవింగ్, నో హెల్మెట్, నో లైసెన్స్,సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని, వాహనదారులు సరైన డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-నల్లగొండ

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు బుధవారం జిల్లా కేంద్రంలో స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలిల మాట్లాడుతూ పోటీ పరీక్షలో మంచి ఉతిర్ణత సాధించి, గొప్ప ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజ సేవ చేయాలన్నారు. స్టడీ మెటీరియల్‌కు ఫౌండేషన్ సభ్యులు పగడాల దశరథ, గంజి భువనేశ్వర్ సాయిరాం మెడికల్ ఏజెన్సీ, సహకరించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు గోపీకృష్ణ, వెంకట్‌రెడ్డి, శివ సాయి, ఫౌండేషన్ సభ్యురాలు రజిత తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిదేవులపల్లి మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్ అధ్యక్షతన బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కూరాకుల మల్లీశ్వరి గోపీనాథ్, చాంప్ల తండా సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగార్జున, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలానంద స్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల ఐలయ్యయాదవ్, మండల నాయకులు కొలను వెంకటేష్ గౌడ్ , సతీష్ గౌడ్, రుద్రారపు భిక్షం, ఉప్పల్ రెడ్డి గ్రామ సర్పంచి మర్రి జలంధర్ రెడ్డి. ఆరెగూడెం సర్పంచ్ అరూరి లాలమ్మ స్వామి.ఎంపీటీసీ ముద్దసాని నీత రమణారెడ్డి దేవస్థానం చైర్మన్ బాలగోని రాజు గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు. ఆవుల జానయ్య యాదవ్ ఏదుళ్ల రాంరెడ్డి. ఏర్పుల పార్వతమ్మ. అరూరి శ్రీనివాసు. ఉపసర్పంచ్ నూతి సత్య శ్రీ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటు

- పారిశ్రామిక వేత్తలు కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి
- ఎస్పీ కే.అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ



పోలీస్‌శాఖ నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణం కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పోలీస్ కార్యాలయంలో సామాజిక భద్రతపైన వివిధ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలీస్‌శాఖ తీసుకుంటున్న సీసీ కెమెరాల ఏర్పాటు సహకరిస్తూ ప్రతి గ్రామాలలో, పట్టణాలలో, వ్యాపార సముదాయాలు, రహదారి కూడలిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా వివిధ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని, వీటిని ప్రతి ప్రాతంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో సీసీ కెమెరాలు కీలకంగా మారుతున్నాయని పేర్కొన్నారు. అనేక కేసులును ఛేదించడంలో, దొంగతనాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించినమని తెలిపారు. ఈ సందర్భంగా రైస్ మిల్ యజమాని రాజేంద్ర ప్రసాద్ సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఒక లక్ష రూపాయల చెక్కును ఎస్పీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, సీఐ రాఘవేందర్, వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్ఐ సంతోష్, వివిధ పరిశ్రమలకు చెందిన నాట్కో రాజకుమార్, రైస్ మిల్ అసోసియేషన్ రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్,వెంకట్ రమణ, లక్ష్మయ్య, బీహెచ్ఈఎల్ ఏకే. సింగ్, బాలరాజు, ఇండియన్ సిమెంట్ సుదీర్‌రెడ్డి, మెగా ఇంజనీరింగ్ నవీన్‌రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మధు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ఎస్పీ కే.అపూర్వరావు హెచ్చరించారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్‌లలో ఇప్పటి వరకు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 1,188 మంది పట్టుబడ్డారిని తెలిపారు. వీరిలో 453 మందిని కోర్టులో హాజరుపరచగా 21 మందికి ఒక రోజు, ఎనిమిది మందికి రెండు రోజులు, ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష, జరిమానా వేస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన వ్యక్తులకు జరిమానా విధించారని చెప్పారు. ఫిబ్రవరిలో మొత్తం 1,188 డీడీ కేసులు నమోదు కాగా రూ.1,78,830 జరిమాన విధించారని తెలిపారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- మాదిగ అమరవీరుల దినోత్సవం
- బకరం శ్రీనివాస్ మాదిగ

నవతెలంగాణ-నల్లగొండ



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎంఎస్పీ నల్లగొండ నియోజకవర్గం ఇన్‌చార్జీ బకరం శ్రీనివాస్ మాదిగ అన్నారు. బుధవారం ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణలో అశువులు బాసిన మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పార్కు వద్ద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేసిన నిర్లక్ష్యం వల్ల వర్గీకరణ పోరులో సురేందర్ మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ, భారతి మాదిగ ఎందరినో ఉద్యమ వీరులను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ 8 సంవత్సరాలు కావాస్తున్నా వర్గీకరణ అంశంపై పార్లమెంట్‌లో గానీ రాజ్యసభలో గానీ మాట్లాడకుండా మాదిగలను ఓటు బ్యాంకుగా ఎన్నికల సందర్భంలో వాడుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేస్తూ వస్తున్నారనిన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా మౌనం వీడి మాదిగలపై చిత్తశుద్ధి ఉంటే మాదిగల చిరకాల కోరిక అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును రాబోయే పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదింప చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు ఇంకా ఉధృతం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించి మాదిగ అమరవీరులకు అంకితం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు కొంపెల్లి రమణగౌడ్, ఏమ్మెస్పి నల్లగొండ మండల ఇన్చార్జ్ బొజ్జ దేవయ్య మాదిగ, కనగల్ మండల ఇన్చార్జి దుబ్బ సత్యనారాయణ మాదిగ, పట్టణ కన్వీనర్ మాసారం వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా నాయకురాలు కురుపాటి కమలమ్మ, బొజ్జ నాగరాజు, తలకొప్పుల రాజు, బేపంగి అర్జున్, బొజ్జ నవీన్, సందీప్, వంశి, నితిన్, కాసర్ల అంజి, సందీప్, ప్రణయ్, నరేష్, పవన్, శివశంకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



దళిత మహిళలకు గజ్జలు పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డలో కోలాటం, భజన కార్యక్రమాలు చేసే నిరుపేద దళిత మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ గజ్జలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వశక్తితో స్వయం ఉపాధి పొందే వారిని ప్రోత్సహించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. పేదలకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , విజయ కుమార్‌రావు , ఎండీ. యూసుఫ్, జానీ, వంటె2పాక నక్షత్, మహేష్, వంటెపాక సతీష్, గాదె చంద్రయ్య, దాసరి రాంచంద్రయ్య, శంకరయ్య ,లక్ష్మయ్య ,పందిరి సతీష్ పాల్గొన్నారు.



అసత్య ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆర్టీఐ ముసుగులో అక్రమాలకు పాల్పడి అవసరం కోసం పార్టీలు మారే రుషి కేశ్వర్ రాజు తనపై అసత్య ఆరోపణలు మానుకోవాలని మిర్యాలగూడ పట్టణ బీఆర్ఎస్ యువజన విభాగం కార్యదర్శి సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వతంత్ర సమర యోధుల భూమి ఆక్రమించినట్లు తనపై సోషల్ మీడియాలో ప్రచారం చేసిన విషయం గురించి భూమి హక్కుదారు ఉబ్బపల్లి శంకర్‌తో కలిసి మాట్లాడారు. సర్వే నెం. 5లో శంకర్ కుటుంబానికి 55గుంటలు ప్రభుత్వ భూమి కేటాయించగా, దానికి హద్దులు లేకపోగా రాళ్లు రప్పలు ఉండగా స్థానికులు స్మశాన వాటికగా ఉపయోగించినట్లు తెలిపారు. హక్కుదార్లు వచ్చి తమ భూమి అని చెప్పగా అప్పటికే అక్కడ తన తండ్రి సమాధి తో పాటు మరి కొన్ని సమాధులు గుంటన్నరలో నిర్మించారు. భూ యాజమాన్యం విన్నపం మేరకు వాటి వరకు గోడ నిర్మించి మిగత స్థలం వారికే వదిలివేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా వ్యక్తి గతంగా తనకు, పార్టీ కి నష్టం కలిగించే అసత్య ఆరోపణలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో 2005 - 2006 సంవత్సరంలో ఎస్ఎస్సీ పూర్తి చేసిన విద్యార్థులలో కూరాకుల సురేష్ సతీమణి కూరాకుల మమత అనారోగ్యంతో హాస్పటల్ లో చికిత్స పొందడంతో విషయం తెలుసుకున్న మిత్రులు ఖర్చుల నిమిత్తం నలబై వేల రూపాయలను బుధవారం కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బైకని నాగరాజు, గోలి మహేష్, మేడిరాజు కిరణ్, లింగస్వామి, పాండు, అనిత, సరస్వతి, నాగేశ్వరి, సాయి, శ్రవణ్, నగేష్, సత్తయ్య, విజయ్, నరేష్, లోకేష్ ,శివ, నాగేష్, నరేష్, పారిజాత, విజయ, సరిత, ప్రసాద్, హరి, శ్రీను, గణేష్ పాల్గొన్నారు.

దివీస్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు దివీస్ లేజారెటరీస్ లిమిటెడ్ వారు ఉచిత హెల్త్ క్యాంప్‌ను డాక్టర్ శ్రీశశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ ప్రారంభించి, విద్యార్థులకు ఉచిత మందులను అందజేశారు. డా.శశిధర్, వైద్య బృందం 293 మంది విద్యార్థిని, విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, దివిస్ లేబరేటరీ ప్రతినిధి వల్లూరి వెంకటరాజు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'దేశ ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు'

నవతెలంగాణ-నకిరేకల్



రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలును చూసి దేశ ప్రజలు సీఎం కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలం లోని మంగళపల్లి గ్రామంలో రూ. 25 లక్షలతో సీసీ రోడ్, రూ. 20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ లో అక్షరాబ్యాసాన్ని ప్రారంభించి బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఇద్దరికి రూ.90 వేల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో మీ అందరి సహకారంతో మూడవసారి ఎమ్మెల్యే అవుతానన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిబదతో పనిచేసి ఓట్లు అడుగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మెన్ పల్ రెడ్డి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ప్రగడపు నవీన్ రావు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గుత్త వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుదవారం చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి 2022 -2023 10వ తరగతి విద్యార్థులకు 16,000 రూపాయల విలువ చేసే స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. ఈ స్టడీ మెటీరియల్స్‌ను గుత్తా సుఖేందర్‌రెడ్డి, యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, ఆర్య వైశ్య సంగం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు విద్యార్థులకు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి, ఎస్ఎంసీ చైర్మెన్ పోలేపల్లి సత్యనారాయణ, గుండెబోయిన సైదులు, కనకదుర్గ గుడి చైర్మన్ శిలా సత్యనారాయణ, బూరుగు కృష్ణయ్య, వెలుపల్లి సందీప్, పీఆర్‌టీయూ చిట్యాల మండల అధ్యక్షులు బాదం బిక్షపతి , సిరిరబోయిన యాదయ్య కుక్కల బిక్షం, చిన్నపాక నాగరాజు, ఉయ్యాల నరేష్, రాచమల్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ

నవతెలంగాణ-దేవరకొండ

సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ రావడం జరిగిందని ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావతు రవీంద్ర కుమార్ అన్నారు .బుధవారం మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మంగలోని బావి గ్రామంలో రూ .33 లక్షలతో చేపడుతున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంగలోని బావి గ్రామంలో 90 శాతం అంతర్గత రోడ్లు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నిర్మల పార్వతయ్య, నేనా వత్తు శ్రీనునాయక్, కొండల్, బొడ్డుపల్లి కృష్ణ, వెంకటయ్య, రామత్తు శ్రీను, శ్రీశైలం, కిష్టా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ -చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. మరి కొంతమంది విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్లీవమ్మ ఉపాధ్యాయులు బాదం బిక్షపతి, కే. విజయలక్ష్మి, ఎన్.వనజ,శ్రీదేవి, రూప, మాధవి, ఎస్ఎంసి చైనెబ్మన్ గోలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

18న విశ్వబ్రాహ్మణుల వివాహ పరిచయ వేదిక

నవతెలంగాణ-దేవరకొండ

నల్లగొండ జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించన్నట్లు అధ్యక్షులు చొల్లేటి భాస్కరాచారి తెలిపారు. బుధవారం వివాహ పరిచయ కరపత్రాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ తల్లిదండ్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివాహ పరిచయం కోసం ఫోటో, కుటుంబ వివరాలు జతపరిచి కమిటీ సభ్యులకు అందించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేపూరి భీష్మాచారి, పెరికేటి రామాచారి, సిరి గద్దె విఠలాచారి, కొల్లేటి కుమారస్వామి, చేపూరి జగన్, కూరేళ్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలో ప్రతిభ కనబరచాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



జరగబోయే ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు అధిక మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరచాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు పదవ తరగతి మోడల్ మెటీరియల్ పుస్తకాలను సొంత ఖర్చులతో ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు అధైర్య పడకుండా ధైర్యంతో పరీక్షలు రాసి అధిక మార్కులు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు విజ్ఞాన శాస్త్రాల కృషి ఎనలేనిది

- **ఎంజీయూ రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు**

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మానవ మనుగడకు విజ్ఞాన శాస్త్రాల కృషి ఎనలేనిది అని రిజిస్ట్రార్ ఎం జి యు ఆచార్య తుమ్మ కృష్ణారావు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మండలి సమర్పించిన, 'రీసెంట్ ఇన్నోవేషన్ ఇన్ సైన్స్" అంశంపై బుధవారం జరిగిన ఒక్కరోజు జాతీయ సెమినార్‌ను రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడకు అవసరమైన ఎన్నో కొత్త ఆవిష్కరణలో సైన్స్ అందించిందని అన్నారు. ఆహారము ఆరోగ్య సంరక్షణలో జీవ శాస్త్రాల ఆవిష్కరణలు వెలకట్టలేని పని అన్నారు.

డిజిటల్ రంగంలో గణాంకాల అవశ్యకత గుర్తించాలి

ఆచార్య హరగోపాల్

ముఖ్య అతిథులు హాజరైన ఆచార్య హరగోపాల్ మాట్లాడుతూ టెక్చువల్ మైనింగ్ లో గణాంకాల యొక్క అవసరతను విద్యార్థులకు వివరించారు. టెక్నాలజీ రంగంలో మారుతున్న వేగాన్ని అందుకోవాలంటే డిజిటల్ రంగంలో గణాంకాల యొక్క అవసరం ఎంతైనా ఉందన్నారు. దృగ్ విషయాలను ఆవిష్కరించడంతోపాటు నిత్య జీవితంలో సైతం గణాంకాలు నిత్యం మనకు సహాయకారిగా తెలియకుండానే ఉపయోగపడుతున్నాయని అన్నారు.



సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులు గుర్తించాలి..

ఆచార్య ఆదినారాయణ

ఆచార్య ఆదినారాయణమాట్లాడుతూ సైన్స్ యొక్క ప్రాముఖ్యతన విద్యార్థులకు వివరించారు, భారత దేశ ముద్దుబిడ్డ సివి రామన్ మరియు అతని యొక్క ప్రయోగాలను విద్యార్థులకు వివరించారు. సైన్స్ పట్ల పరిశోధనల పట్ల విద్యార్థులకు చిన్నప్రాయంలోనే బీజాలు పడాలని అన్నారు. సైన్సు ఒక స్వయం ప్రతిపత్తి విస్తృతమైన నిరాడంబరమైన రంగం అని పేర్కొన్నారు. మున్ముందు మరిన్ని ఆవిష్కరణలకు విశ్వవిద్యాలయాలు చొరవచూపి ముందడుగు వేయాలని అన్నారు. నేడు మన ముందున్న అనేక సవాళ్లలో వాతావరణ మార్పులు వ్యవసాయం ఉపాధి ఆరోగ్యం విద్య తదితర అంశాల అన్నిటిపై సైన్సు విస్తృతమైన పరిశోధనల ద్వారా విప్లవాత్మకమైన మార్పులకు సహాయ పడాలని అన్నారు. డాక్టర్ ఏ వేణుగోపాల్ ఐసీటీ శాస్త్రవేత్త హైదరాబాద్ వారు మాట్లాడుతూ నేడు ప్రజా అవసరాలకు ఇంధనం అత్యంత కీలకమని ఈ రంగంలో పరిశోధనలకు సైతం మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఉద్గారాలను తగ్గించే ఇంధనాలను ఆవిష్కరించడంలో రసాయన శాస్త్రాలు ముందుండాలని అన్నారు. సాంప్రదాయక వనరులు నానాటికి అంతరించి పోతున్న దృష్ట్యా మనకు రాబోయే అతిపెద్ద సవాలు ఇదేనని ఈ రంగంలో మంచి భవిష్యత్తు కోసం ప్రయోగాలు జరగాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అన్నపూర్ణ ఆర్ఎస్ పుట్టి మాట్లాడుతూ సామాన్య ప్రజానీకాన్ని చైతన్యపరచడంలో విద్యార్థుల పాత్ర ఎంతైనా ఉందని అన్నారు. విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దోమల రమేష్, డాక్టర్ బిక్షమయ్య, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ రామచంద్ర గౌడ్, డాక్టర్ మద్దిలేటి డాక్టర్ ప్రేమ్ సాగర్, డాక్టర్ రమేష్ సమ్రీన్ కాజ్మీ, గీతాంజలి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-నాంపల్లి



రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన కొడుకును కాపాడాలని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఓ తండ్రి ఆర్థిక సాయం చేసే దాతలను వేడుకొంటున్నాడు. నల్గొండ జిల్లా, నాంపల్లి మండలం, బండ తిమ్మాపురం గ్రామపంచాయతీ నిరుపేద కుటుంబానికి చెందిన బుడిగ పాక అంజయ్య కుమారుడు బుడిగపాక తరుణ్ గత ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం తగిలి హైదరాబాదులోని బీఎన్.రెడ్డి నగర్ బృంగి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అంజయ్య గత 15 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో చాలీచాలని, అరకొర వేతనాలతో జీవితాన్ని నెట్టుకొస్తూ ఉన్నాడు. అసలే ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండి జీవితాన్ని నెట్టుకుస్తుండగా తన కుమారుడికి రోడ్డు ప్రమాదం జరగడంతో మూలిగే నక్కపై తాడిపండు పడ్డట్టుగా ఆయన పరిస్థితి దిక్కుతోచకుండా మారిందిని, తన కుమారుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలు కావడంతో ఆయన కన్నీరు మున్నీరుగా విలపించారు. తన కుమారుడు తరుణ్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నందున దాతలు ముందుకు వచ్చి తగిన సహాయం అందించి ఆదుకోవాలని దాతలకు విజ్ఞప్తి చేశారు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మాకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, వైద్య చికిత్స కోసం అవసరమైన డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి తోచినంత ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దాతలు సహాయం అందించవలసిన ఫోన్ పే, గూగుల్ పే 9550398828 పగిడిమర్రి నరసింహ నెంబర్‌కు పంపించాలని దాతలను కోరారు.

రంజాన్ మాసానికి ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నెల ప్రారంభానికి ముందే వారం రోజుల్లో రాబోతున్న షబ్- ఏ - బరాత్‌కు నల్లగొండ పట్టణంలోని ఖబరస్తాన్ (శ్మశానవాటిక) లలో క్లీనింగ్, లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని 23వ వార్డ్ కౌన్సిలర్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రమణాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చేస్తున్న ఏర్పాట్లు మాదిరిగానే ఈసారి కూడా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రస్తుతం పట్టణం లో పెరుగుతున్న దొంగతనాలను అరికట్టడానికి 23వ వార్డు లోని మన్యంచల్క , హైదర్ ఖాన్ గూడ, రహ్మత్ నగర్ లలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, వార్డులలోని ముఖ్య కూడళ్ళలో కూడా కెమెరాల ఏర్పాటు కు అవసరమైన నిధులు మంజూరు చేయించాలని కోరారు. కమిషనర్ ను కలిసిన వారిలో వార్డు సభ్యులు యాసిన్, యూసుఫ్, సయీద్, జావీద్, యూసుఫ్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ కోరారు. బుధవారం పట్టణంలోని 11వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ రహత్ అలీ, వార్డ్ కౌన్సిలర్ తస్కిన్ సుల్తానా, డాక్టర్ విజయ, సూపర్వైజర్ సఫియా, మెడికల్ సిబ్బంది లింగయ్య, మున్సిపల్ సిబ్బంది రవికుమార్, ఏఎన్ఎంలు, ఆర్పీలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-నకిరేకల్

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వల్లభాపురం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎవరు చేయలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయమ్మ నాయకులు భీమనబోయిన ప్రసాద్, భీమనబోయిన వెంకటేశ్వర్లు, భక్తిని రామకృష్ణ, మాధవినోద్, తీర్పారి కృష్ణ, ఎల్ల స్వామి, గణేష్ పాల్గొన్నారు.

మర్రిగూడ ఎస్ఐ ఎస్పీ ఆఫీస్‌కు ఎటాచ్

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న సైదా బాబును బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్పీ ఆఫీస్‌కు ఎటాచ్ చేసినట్టుగా సీఐ విఠల్ రెడ్డి బుధవారం తెలిపారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-మునుగోడు

భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఆఫీస్‌లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి చాపల శీను డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెక్క ఆడితే కానీ డొక్కనని కార్మికులకు ప్రభుత్వం అందించే బిల్లులను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచకుండా లబ్ధిదారునికి వెంటనే అందజేస్తే కార్మికులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన కార్మికునికి నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఎలాంటి ప్రమాదం జరిగిన ప్రభుత్వం వారిని ఆదుకొని కుటుంబానికి తగినట్టు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కార్మికునికి ప్రభుత్వపరంగా డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఇండ్ల స్థలాలు లేని కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈదా యాదయ్య, ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి బెల్లం శివయ్య ,కోశాధికారి భీమనపల్లి స్వామి , యాసరాని వెంకన్న , దొమ్మాటీ గిరి , మాలాద్రి , ఏర్పుల నరసింహ , రమణయ్య , పందుల చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏల సమస్యల పరిష్కారం కోసం ధర్నా

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

ఐకేపీ వీవోఏల సమస్యల పరిష్కారంకై అడవిదేవులపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. వివోఏల సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ బాలాజీ నాయక్‌కు, ఎంపీడీవో షరీఫ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు కుర్ర నాగ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రూ.3900 చాలీచాలని వేతనంతో కుటుంబాన్ని పోషించుకోవడం చాలా కష్టంగా ఉందన్నారు అందువలన వివో ఏల సమస్యలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాము వాటిని పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు ,జ్యోతి, భవాని, నర్మద ముని, వినోద తదితరులు పాల్గొన్నారు